




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States








సంపుటి : 24 | సంచిక : 11 | ది. 6-3-2025 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# హస్తినలో విరిసిన తెలంగాణ సంస్కృతీ శోభ..

● రాష్ట్రపతి భవన్ లో "వివిధ తాకా అమృత్ మహోత్సవ్" ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్, ఉప ముఖ్య మంత్రి.







**న్యూఢిల్లీ,మార్చి 5 (వార్తాప్రభ) :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిధిగా రాష్ట్రపతి భవన్ లోని అమృత్ ఉద్యాన్ లో ఏర్పాటు చేసిన "వివిధతా కా అమృత్ ఉత్సవ్" ప్రారంభం కార్యక్రమంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క లు పాల్గొన్నారు. ప్రధాన కార్యక్రమానికి ముందు రాష్ట్రపతి అన్ని రాష్ట్రాల స్టాళ్ళను సందర్శించారు.కాగా తెలంగాణ పెవిలియన్కు విచ్చేసిన రాష్ట్రపతిని గవర్నర్,ఉప ముఖ్యమంత్రి సాదరంగా ఆహ్వానించి తెలంగాణ చేనేత కళాకారుల పనితనాన్ని,చేతివృత్తుల ప్రాముఖ్యతను స్వయంగా వారికి వివరించారు. అగ్గి పెట్టెలో పట్టే విధంగా చేతితో చీర నేసిన సిరిసిల్ల నేతకారుల పనితీరును రాష్ట్రపతి ప్రముఖంగా ప్రశంసించి,నేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపముఖ్యమంత్రి స్టాళ్ళన్నింటినీ కలియ తిరిగి వాటి నిర్వాహకులతో ముచ్చటించారు.ప్రధాన కార్యక్రమం అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ప్రదర్శించిన "గుస్సాడి" నృత్యం చూపరులను ఆకట్టుకుంటుంది.నేటి ఉత్సవ ప్రారంభ కార్యక్రమానికి అన్ని దక్షిణాది రాష్ట్రాల గవర్నర్లు,సంబంధిత మంత్రులు హాజరయ్యారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ చేపట్టిన "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్"లో భాగంగా గత సంవత్సరం నుండి భారత రాష్ట్రపతి కార్యాలయ ఆధ్వర్యంలో ఈ వివిధతకా అమృత్ ఉత్సవాలు జరుపుతున్నారు.భారతదేశంలోని సాంస్కృతిక, భాషా, మరియు సంప్రదాయ వైవిధ్యాన్ని పురస్కరించుకుంటూ "భిన్నత్వం లో ఏకత్వం" అనే స్ఫూర్తిని చాటి చెప్పటమే ఈ కార్యక్రమ లక్ష్యం. ఈ రోజు ప్రారంభమయ్యే ఉత్సవాలలో అన్ని దక్షిణ భారత భారత రాష్ట్రాలు పాల్గొన్నాయి. అందరికీ ఉచితం గా ప్రవేశ సదుపాయం కల్పించారు . ఈ నెల 6వ తేదీ నుండి 9వతేదీ వరకు జరగనున్న ఈ ఉత్సవంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం సైతం పెవిలియన్ ఏర్పాటు చేసింది.ఈ పెవిలియన్ లో రాష్ట్రానికి చెందిన పద్మశ్రీ పురస్కార గ్రహీతలు గజం అంజయ్య,గజం గోవర్ధన్ లతో సహ 20మంది వివిధ ప్రాంతాల ప్రముఖ చేనేత కార్మికులు,20 మంది హస్తకళా నిపుణులచే స్టాళ్ళు ఏర్పాటు చేయబడ్డాయి. అంతే కాకుండా ముగ్గురు హస్తకళా నిపుణులు స్వయంగా ఆయా వస్తువుల తయారీ పద్ధతిని అతిధులకు చూపించారు.అదే విధంగా అతిధులకు నోరురించే విధంగా తెలంగాణ రుచులతో కూడిన ఫుడ్ స్టాల్ ను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా అతిధులను అలంరించడానికి రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ కళారూపాలైన ఒగ్గు డోలు,పేరిణి, గుస్సాడీ ప్రదర్శనలు నిర్వహించారు.

# ఆర్థికవ్యవస్థలో పెట్టుబడులు,విద్యుత్ సంస్కరణలు

● వీడియో సమావేశంలో ప్రధాని మోదీ



**అమరావతి,మార్చి 5 (వార్తాప్రభ) :** కేంద్ర బడ్జెట్-ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడులు,విద్యుత్ రంగ సంస్కరణల అంశంపై వివిధ కేంద్ర,రాష్ట్ర అధికారులుతో నిర్వహించిన వెబ్ నార్ వీడియో సమావేశంలో ఢిల్లీ నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు.ఈసందర్భంగా ప్రధాని మాట్లాడుతూ వికసిత్ భారత్ 2047 లో భాగంగా భారత దేశాన్ని5 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్దం చేసి అమలు చేస్తున్నట్టు పేర్కొన్నారు.ఇన్వెస్టుమెంట్ ఇన్ ఎకానమీ అంశానికి సంబంధించి ఆయన మాట్లాడుతూ నాణ్యతతో కూడిన వైద్య సేవలను క్షేత్రస్థాయి వరకూ తీసుకువెళ్ళాలనేదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఆదిశగా తగిన ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు.కేంద్ర బడ్జెట్లో కృత్రిమ మేధ(ఏI) తో కూడిన విద్యా విధానానికి అధిక నిధులు కేటాయించడం జరిగిందన్నారు.హెల్తు టూరిజం ప్రమోషన్ కు కూడా బడ్జెట్లో అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరిగిందని ప్రధాని నరేంద్ర మోడి అన్నారు. ఈవీడియో సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అంతర్-రాష్ట్ర ప్రసార సామర్థ్యాన్ని పెంచుకోవడానికి తగిన ప్రోత్సాహకాలను అందించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రణాళికాబద్ధమైన పునరుత్పాదక ఇంధన సామర్థ్యాలు మరియు గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులకు అనుసంధానించవచ్చని తెలిపారు. విద్యుత్ రంగం మన దేశ మౌలిక సదుపాయాలకు వెన్నెముక, ఇది ఆర్థిక వృద్ధికి మరియు మెరుగైన జీవన నాణ్యతకు అవసరమన్నారు.రాష్ట్రాలలో విద్యుత్ గ్రిడ్ యొక్క సామర్థ్యం, విశ్వసనీయత మరియు సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో విద్యుత్ రంగ సంస్కరణలలో రాష్ట్రాంతర ప్రసారాన్ని పెంచడం ఒక కీలకమైన అంశమని విజయానంద్ చెప్పారు.అదే విధంగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి విద్యుత్ ఉత్పత్తి 100 రెట్లు పెరిగినప్పటికీ, పెరుగుతున్న డిమాండ్ కు తగిన విధంగా నిరంతర సంస్కరణలు అవసరమని తెలిపారు.ప్రసార నష్టాలను తగ్గించడానికి మరియు గ్రిడ్ స్థిరత్వాన్ని పెంచడానికి ఆధునిక ప్రసార మౌలిక సదుపాయాలలో మరిన్ని పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.డిస్కమ్‌ల ఆర్థిక స్థిరత్వానికి అధిక నష్టాలను పరిష్కరించి బిల్లింగ్ సామర్థ్యాన్ని మెరుగుపరచడం మరియు సకాలంలో టారిఫ్ సవరణలను నిర్ధారించడం వంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పునరుత్పాదక ఇంధన సామర్థ్యం విస్తరణకు వాతావరణ లక్ష్యాలను చేరుకోవడానికి, ఇంధన వనరులను వైవిధ్యపరచడానికి భారతదేశం యొక్క క్లీన్ ఎనర్జీ పరివర్తనను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు.అదే విధంగా ఇంధన రంగంలో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాలు మరింత పెరగాలన్నారు. వినియోగదారుల భాగస్వామ్యం కింద ఇంధన పరిరక్షణ మరియు స్మార్ట్ మీటరింగ్ చొరవలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు.రాష్ట్రాలలో విద్యుత్ గ్రిడ్ యొక్క సామర్థ్యం, విశ్వసనీయత మరియు సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో విద్యుత్ రంగ సంస్కరణలలో రాష్ట్రాంతర ప్రసారాన్ని పెంచడం ఒక కీలకమైన అంశమన్నారు.స్థిరమైన అభివృద్ధిని నడిపించడానికి, ప్రసార నష్టాలను తగ్గించడానికి మరియు ఆర్థిక వృద్ధికి మద్దతు ఇవ్వడానికి చివరికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరియు దేశం రెండింటికీ ప్రయోజనం చేకూర్చడానికి ఆంధ్రప్రదేశ్ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవడానికి కట్టుబడి ఉందని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు. ఈసమావేశంలో ట్రాన్స్కో జెఎండి కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సర్వతోముఖ అభివృద్ధికి సహకరించండి

● కేంద్ర మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వినతి



**న్యూఢిల్లీ,మార్చి 5 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. రెండు రోజుల ఈ పర్యటన కోసం బుదవారం మధ్యాహ్నం 3 గంటలకు హస్తినకు చేరుకున్నారాయన. ఆ వెంటనే పలువురు కేంద్ర మంత్రులతో సమావేశం అయ్యారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రయోజనాల గురించి చర్చించారు.ఢిల్లీ విమానాశ్రయంలో చంద్రబాబుకు ఘన స్వాగతం లభించింది. కొందరు ఎంపీలు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడితో కలిసి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా నివాసానికి బయలుదేరి వెళ్లారు. ఆయనతో సమావేశం అయ్యారు.దాదాపుగా గంటకు పైగా అమిత్ షా- చంద్రబాబు మధ్య సమావేశం కొనసాగింది. పలు అంశాలు ఈ సందర్భంగా వారి మధ్య ప్రస్తావనకు వచ్చాయి. రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన అంశాలు, రావాల్సిన బకాయిలు, పోలవరం ప్రాజెక్టుకు నిధుల మంజూరు.. వంటి విషయాలపై చర్చలు సాగాయి.రాష్ట్రంలో శాసన, లోక్‌సభ సభ నియోజకవర్గాల సంఖ్య పెంపుపై అంశం వారి మధ్య ప్రధానంగా చర్చకు వచ్చినట్లు చెబుతున్నారు. విభజన చట్టం ప్రకారం- రాష్ట్రంలో ఇప్పుడున్న అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 175 నుంచి 225కు పెరగాల్సి ఉంది. వీటిపై చంద్రబాబు.. అమిత్ షాతో చర్చించారని అంటున్నారు. ఇది ఇలా వుండగా బిజెపి దేశంలో వన్ నేషన్- వన్ ఎలక్షన్ కింద జమిలి ఎన్నికలు జరగాల్సి వస్తే..అత్యంత సీనియర్ నాయకుడిగా, ఎన్డీఏ కీలక భాగస్వామ్య పక్ష నేతగా ఇతర కూటమి పార్టీలను సమన్వయం చేయాల్సిన బాధ్యతలను బీజేపీ అగ్రనాయకత్వం చంద్రబాబుకు అప్పగించవచ్చంటూ ప్రచారం జరుగుతోంది. ఈ అంశం కూడా వారి మధ్య చర్చకు వచ్చినట్లు చెబుతున్నారు. ఈ భేటీ ముగిసిన అనంతరం చంద్రబాబు ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌ను ఆమె నివాసంలో కలుసుకున్నారు. రాజధాని అమరావతి నిర్మాణానికి ఆర్థిక సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. రాష్ట్రానికి రావాల్సిన జీఎస్టీ బకాయిల విడుదల గురించి కూడా కోరారని అంటున్నారు. చంద్రబాబు ప్రతిపాదనలపై నిర్మల సీతారామన్ సానుకూలంగా స్పందించారని తెలుస్తోంది. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిను కలిసి పలు ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయమని విజ్ఞప్తి చేశారు. మరి కొందరు కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం కలవనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పనుల్లో నిలిపేందుకు ఆర్థిక వేసాలుబాటు అందించేందుకు కేంద్ర మంత్రులను చంద్రబాబు విజ్ఞప్తి చేయనున్నట్లు సమాచారం.

# జగన్ ను క్షమించి వదిలేస్తున్నా..

● జగన్ చేస్తున్న ఆరోపణలు గందరగోళానికి దారితీస్తున్నాయి ● తప్పుడు ప్రచారానికి తెరదించాలని నిర్ణయించుకున్నా ● జగన్ ప్రతిపక్ష హెూదాపై స్పందించిన స్పీకర్



**వెలగపూడి,మార్చి 5 (వార్తాప్రభ) :** ప్రతిపక్ష హెూదాపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హైకోర్టుకు కూడా వెళ్లారని ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ప్రతిపక్ష నాయకుడిగా తనను ప్రకటించేలా ఆదేశించాలని కోర్టులో ఆయన పిటిషన్ వేశారని చెప్పారు. ఇందులో సభాపతిని, శాసన వ్యవహారాల మంత్రిని ప్రతివాదులుగా చేర్చారని పేర్కొన్నారు. న్యాయ ప్రక్రియ కొలిక్కి వచ్చేవరకు తాను వేచి చూద్దామని అనుకున్నట్లు వివరించారు. కానీ ఇటీవల కాలంలో జగన్, వైఎస్సార్సీపీ నేతల వ్యాఖ్యలు తన దృష్టికి వచ్చాయని వెల్లడించారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా జగన్‌కు ప్రతిపక్ష హెూదాపై సభలో స్పీకర్ ప్రకటన చేశారు. స్పీకర్‌కు హైకోర్టు సమన్లు జారీచేసిందని కూడా వార్తలు వస్తున్నాయని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. జగన్ పిటిషన్‌కు విచారణ అర్హత ఉందో లేదో ఇంకా నిర్ధారణ జరగలేదన్నారు. కానీ ఆయన నిరాధార ఆరోపణలతోనే తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు. జగన్ చేస్తున్న ఆరోపణలు గందరగోళానికి దారితీస్తున్నాయని చెప్పారు. అందుకే తప్పుడు ప్రచారానికి తెరదించేందుకు నిర్ణయించినట్లు వివరించారు. "లోక్‌సభలో టీడీపీ నేత ఉపేంద్రకు ప్రతిపక్ష నేత హెూదా ఇచ్చారనేది అవాస్తవం. నాడు లోక్‌సభలో టీడీపీ గ్రూపు నేత నాయకుడిగానే గుర్తించారు. ఏమీ తేలకముందే ప్రతిపక్ష హెూదాపై జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. ఎంతటి వారిపైనైనా అసత్యాలు ప్రచారం చేసే ధోరణితో జగన్ వెళ్తున్నారు. తప్పుడు ప్రచారానికి తెరదించేందుకు రూలింగ్ ఇవ్వాలని నిర్ణయించానని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తిలిపారు. అభియోగాలు, బెదిరింపులతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాకు గతేడాది జూన్ 24న లేఖ రాశారు.

## గ్రామ పంచాయతీ కార్యాలయం - పెద్దాపురం
### టెండరు ప్రటన

తేదీ : 05-03-2025

ఎన్టీఆర్ జిల్లా, జిల్లా, వీరులపాడు మండలం, పెద్దాపురం గ్రామ పంచాయతీ 2025-26 సంవత్సరమునకు గ్రామ పంచాయతీ ఏరియాలో ఈ దిగువ వివరించిన పనులు చేయుటకు రేట్ కాంట్రాక్ట్ పద్ధతిపై-4(నలుగురు) వ్యక్తుల సేవలు వినియోగించుకొనుటకు 4 (నలుగురు) వ్యక్తుల సప్లయి కోరుచూ ది.12-03-2025వ తేదీ ఉదయం 11 గంటల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనివేళ అందు అడిగి తెలుసుకొనగలరు.

| వ.నెం. | టెండరు వివరము | టెండరు కాలము | ధరావత్తు |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1. | గ్రామ పంచాయతీ ఏరియాలోపారిశుద్ధ్య పనులు నిర్వహించుటకు -2 (ఇద్దరు) వ్యక్తుల సేవలు. | ది.01-04-2025 నుండి ది.31-03-2026 వరకు (ఒక సంవత్సర కాలము) | |
| 2. | గ్రామ పంచాయతీ వీధి దీపములు రిపేరు పనులు నిర్వహించుటకు -1 (ఒకరు) వ్యక్తుల సేవలు. | -Do- | రు.1000/- |
| 3. | గ్రామ పంచాయతీ ఏరియాలో మంచినీటి సరఫరా ట్యాంకు ఆపరేటరు పనులు నిర్వహించుటకు -1 (ఒకరు) వ్యక్తుల సేవలు. | -Do- | |

గమనిక :- 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) గ్రామ పంచాయతీ నిధుల లభ్యత బట్టి చెల్లింపులు జరుపబడును.

సం/- నిప్పులపల్లి శాంతమ్మ
సర్పంచ్
గ్రామ పంచాయతీ, పెద్దాపురం

సం/- ఎం.కోటేశ్వరరావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ, పెద్దాపురం

## గ్రామ పంచాయతీ కార్యాలయం - నరసింహారావుపాలెం
### టెండరు ప్రటన

తేదీ : 05-03-2025

ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం, నరసింహారావుపాలెం గ్రామ పంచాయతీ 2025-26 సంవత్సరమునకు గ్రామ పంచాయతీ ఏరియాలో ఈ దిగువ వివరించిన పనులు చేయుటకు రేట్ కాంట్రాక్ట్ పద్ధతిపై-4(నలుగురు) వ్యక్తుల సేవలు వినియోగించుకొనుటకు 4 (నలుగురు) వ్యక్తుల సప్లయి కోరుచూ ది.12-03-2025వ తేదీ ఉదయం 11 గంటల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనివేళ అందు అడిగి తెలుసుకొనగలరు.

| వ.నెం. | టెండరు వివరము | టెండరు కాలము | ధరావత్తు |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1. | గ్రామ పంచాయతీ ఏరియాలోపారిశుద్ధ్య పనులు నిర్వహించుటకు -2 (ఇద్దరు) వ్యక్తుల సేవలు. | ది.01-04-2025 నుండి ది.31-03-2026 వరకు (ఒక సంవత్సర కాలము) | |
| 2. | గ్రామ పంచాయతీ వీధి దీపములు రిపేరు పనులు నిర్వహించుటకు -1 (ఒకరు) వ్యక్తుల సేవలు. | -Do- | రు.1000/- |
| 3. | గ్రామ పంచాయతీ ఏరియాలో మంచినీటి సరఫరా ట్యాంకు ఆపరేటరు పనులు నిర్వహించుటకు -1 (ఒకరు) వ్యక్తుల సేవలు. | -Do- | |

గమనిక :- 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) గ్రామ పంచాయతీ నిధుల లభ్యత బట్టి చెల్లింపులు జరుపబడును.

సం/- బోమిశెట్టి దుర్గాదేవి
సర్పంచ్
గ్రామ పంచాయతీ, నరసింహారావుపాలెం

సం/- వై.సునీల్‌కుమార్
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ, నరసింహారావుపాలెం

## గ్రామ పంచాయతీ కార్యాలయం - వెల్లంకి
### టెండరు ప్రటన

తేదీ : 05-03-2025

ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం, వెల్లంకి గ్రామ పంచాయతీ 2025-26 సంవత్సరమునకు గ్రామ పంచాయతీ ఏరియాలో ఈ దిగువ వివరించిన పనులు చేయుటకు రేట్ కాంట్రాక్ట్ పద్ధతిపై-4(నలుగురు) వ్యక్తుల సేవలు వినియోగించుకొనుటకు 4 (నలుగురు) వ్యక్తుల సప్లయి కోరుచూ ది.12-03-2025వ తేదీ ఉదయం 11 గంటల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో సదరు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనివేళ అందు అడిగి తెలుసుకొనగలరు.

| వ.నెం. | టెండరు వివరము | టెండరు కాలము | ధరావత్తు |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1. | గ్రామ పంచాయతీ ఏరియాలోపారిశుద్ధ్య పనులు నిర్వహించుటకు -2 (ఇద్దరు) వ్యక్తుల సేవలు. | ది.01-04-2025 నుండి ది.31-03-2026 వరకు (ఒక సంవత్సర కాలము) | |
| 2. | గ్రామ పంచాయతీ వీధి దీపములు రిపేరు పనులు నిర్వహించుటకు -1 (ఒకరు) వ్యక్తుల సేవలు. | -Do- | రు.1000/- |
| 3. | గ్రామ పంచాయతీ ఏరియాలో మంచినీటి సరఫరా ట్యాంకు ఆపరేటరు పనులు నిర్వహించుటకు -1 (ఒకరు) వ్యక్తుల సేవలు. | -Do- | |

గమనిక :- 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) గ్రామ పంచాయతీ నిధుల లభ్యత బట్టి చెల్లింపులు జరుపబడును.

సం/- షేక్ హుస్సేన్ బీ
సర్పంచ్
గ్రామ పంచాయతీ, వెల్లంకి

సం/- ఎం.కోటేశ్వరరావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ, వెల్లంకి

# బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ

● ఇప్పటివరకు చంద్రబాబు ఇచ్చింది బోడి సున్న
● అసెంబ్లీలో ప్రతిపక్షం మాటలు వినే పరిస్థితి లేదు
● వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి



**విజయవాడ, మార్చి 5 (వార్తాప్రభ) :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌ల లోనూ మోసం తప్ప ఏమీ లేదని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఇప్పటి వరకు చంద్రబాబు ఇచ్చింది బోడి సున్నా అని విమర్శించారు. 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ' అని ఎన్నికల్లో ప్రచారం చేసిన చంద్రబాబు ఇప్పుడు మోసం తప్ప ఏమీ చేయడం లేదని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రతిపక్షం మాటలు వినే పరిస్థితి లేదన్నారు. అందుకే మీడియా ముందుకు వచ్చామని తెలిపారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టిందని, ఇప్పటివరకు ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లలోనూ మోసం తప్ప ఏమీ లేదన్నారు. దత్తపుత్రుడితో కలిసి మేనిఫెస్టో విడుదల చేశారని, మేనిఫెస్టో హామీలపై అడిగితే వారి నుంచి సమాధానం రావడం లేదన్నారు. ఎన్నికలప్పుడు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ ఊదరగొట్టారు. ప్రతి ఇంటికి బాండ్లు కూడా పంచారు. ఇప్పటివరకు చంద్రబాబు ఇచ్చింది మాత్రం బోడి సున్నా అని జగన్ ఆరోపించారు. అలాగే 20 లక్షల ఉద్యోగాలు, రూ. 3 వేల నిరుద్యోగ భృతి అన్నారని, రెండు బడ్జెట్‌లలోనూ నిధులు కేటాయించలేదని విమర్శించారు. ఆత్మస్తుతి-పరనింద అన్నట్లుగా కూటమి వార్షిక బడ్జెట్ ప్రసంగం ఉందన్నారు. 4 లక్షల మందికి ఉపాధి కల్పించామని గవర్నర్ ప్రసంగంలో అబద్ధాలు చెప్పించారని మండిపడ్డారు.

# భారీగా గంజాయి స్వాధీనం.. 8 మంది అరెస్టు

- 492కేజీల గంజాయి రూ.2,78,000 నగదు
- రెండు వాహనాలు స్వాధీనం - కాకినాడ జిల్లా ఎస్పీ





**కాకినాడ,మార్చి 5 (వార్తాప్రభ) :** 492 కేజిల గంజాయితో కాకినాడ జిల్లా(1),అల్లూరి జిల్లా(3), తమిళనాడు(2) మరియు కర్ణాటక(2) కు చెందిన మొత్తం 8 మంది ముద్దాయి లను అరెస్టు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ తెలిపారు. ఒక మహీంద్రా టీ యూవీ కార్,ఒక మోటార్ సైకిల్,రూ. 2,78,000నగదు,ఏడు సెల్ ఫోన్ లు మొత్తం 30,52,000 విలువ గల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. ఏజెన్సీ ప్రాంతం నుండి జగ్గంపేటకు అక్కడి నుండి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు గంజాయి తరలిస్తుండగా వచ్చిన సమాచారం మేరకు జగ్గంపేట (ఎం), జగనన్న కాలనీలో ఒక ఇంటిలో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మహీంద్రా కారు ఏపీ 31డిడి 4032లో 7 బస్తాలు గంజాయి, ఇంటిలో 10 బస్తాలు గంజాయి,క్యాష్ 2,78,000, ఏడు సెల్ ఫోన్ లు,ఒక హీరో హోండా మోటార్ సైకిల్ ఏపీ 39EG7230 స్వాధీనం చేసుకొని 8 ముద్దాయిలను అరెస్టు చేయడము జరిగిందన్నారు.ఈ కేసు లో ఎ1 ఏజెన్సీ ప్రాంత సప్లయర్స్ కు ఇతర రాష్ట్రాల కనుగోలు దారులకు మధ్యవర్తిగా,డిస్ట్రిబ్యూటర్ గా వ్యవహరిస్తున్నాడు.ఈ కేసులో మరో ఇద్దరు తమిళనాడుకు చెందిన మురుగన్, కర్ణాటకకు చెందిన సర్వన్ అనే వ్యక్తులను అరెస్ట్ చేయవలసి ఉన్నది. ఎ1 కు రెండు, ఎ2 కి ఒక పాత కేసులు కలవు.ఈ కేసును ను పట్టుకోవడంలో చురుకుగా వ్యవహరించిన జగ్గంపేట సిఐ వై.ఆర్కే శ్రీనివాస్,జగ్గంపేట ఎస్సై టి.రఘునాథ రావు,గండేపల్లి ఎస్సై శివ నాగబాబు, కిర్లంపూడి ఎస్సై జి. సతీష్,హెచ్సి- సలీం (గండేపల్లి),పీసీలు పి.కృపారావు(గండేపల్లి), బాలాజీ (గండేపల్లి),సత్యనారాయణ (జగ్గంపేట), హోం గార్డులు అనీల్, వీరబాబు,సోమరాజు, సూరిబాబు లను ఉన్నత అధికారులను ఆయన అభినందించారు. పెద్దాపురం ఎస్డీ పివో శ్రీహరి రాజు ఆధ్వర్యంలో సిఐ వై.ఆర్కే శ్రీనివాస్ కేసు ను దర్యాప్తు చేస్తున్నారు.ఈ కేసులో ఫైనాన్సర్ ఇన్వెస్టిగేషన్ కూడా చేయడం జరుగుతుంది.ముద్దాయిలు గంజాయి వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తులను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది. ఎవరైనా సరే ఇళ్లను అక్రమ అసాంఘిక కార్యక్రమాలకు అద్దెకు ఇచ్చినచో వారిపై కూడా కఠిన చర్యలు తీసుకొనబడును.

# తపస్సుకాల దీక్షలు ప్రారంభం

- మైలవరం ఆర్ సి యం చర్చి లో ఘనంగా విభూది బుధవారం ప్రార్థనలు
- మట్టినుంచి వచ్చిన ఈ శరీరం మరలా మట్టిలోనే కలిసిపోవును-రెవ. ఫా. కె. అనిల్ ఫ్రాన్సిస్





**మైలవరం,మార్చి 5 (వార్తాప్రభ) :** స్థానిక శాంతినగర్ ఆర్ సి యం (RCM) విచారణ దేవాలయంలో విభూది బుధవార ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు.విచారణ గురువు రెవ. ఫా. కె. అనిల్ ఫ్రాన్సిస్ ప్రసంగిస్తూ తపస్సుకాల ఉపవాస ప్రార్థనలు బుధవారంతో ప్రారంభమయ్యాయని, ఈ విధంగా గుడ్ ఫ్రైడే వరకు అనగా యేసయ్య మరణం వరకు కొనసాగుతాయని తెలిపారు. మనిషిలో ప్రతినిత్యం పాపము పెరిగిపోతూ దేవునికి దూరమైపోతున్నాడని, మట్టినుంచి వచ్చిన ఈ శరీరం మరలా మట్టిలోనే కలిసిపోతుందని, కాని యేసయ్య పలికే మాట మనిషి జీవితం అశాశ్వతమని అదే నీటిమీద బుడగ వంటిదనే నిజసత్యం తెలుసుకుని ప్రతి వ్యక్తి పాపాన్ని వీడి దేవునియందు భయభక్తులు కలిగి నీతిమంతులుగా జీవించాలని క్రైస్తవ భక్తులకు వివరించారు. విచారణ గురువు తపస్సుకాలాన్ని ప్రారంభిస్తూ మొదటిగా సిద్ధపాటుగా,మంచి పాపసంకీర్తనం చేయించే భక్తుల నుదిటిపై విభూదితో శిలువ గుర్తు వేసి దివ్య పూజాబలి సమర్పించి, 14 స్థలాల శిలువ మార్గాన్ని ప్రారంభించారు.ఈ 40 రోజులు నిష్ఠ. భక్తిశ్రద్ధలతో క్రీస్తు శ్రమల పాటుల స్మరణ చేయాలని కోరారు.అనంతరం 120 మంది భక్తులు దీక్షను స్వీకరించారు.వీరితో పాటు ప్రతి ఒక్క విశ్వాసి ఈ 40 రోజులు ఉపవాసము,ప్రార్థన, పుణ్య కార్యాలు తప్పనిసరిగా ఆచరించాలని సూచించారు. విభూది బుధవార ప్రార్థనలలో మైలవరం విచారణలోని 16 సంఘాల విశ్వాసులు సుమారు 900 మంది పాల్గొన్నారు.

# ఫుట్ బాల్ గేమ్స్ లో ప్రతిభ చూపిన శ్రీలక్ష్మికి ఘన సన్మానం..

**ఉప్పలపాడు,మార్చి 5 (వార్తాప్రభ) :** జాతీయస్థాయి మరియు రాష్ట్ర స్థాయిలో ఫుట్ బాల్ ఆడిన సందర్భంగా తాడిబోయిన శ్రీలక్ష్మిని ఉప్పలపాడు జడ్పీ హైస్కూల్ లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ కర్నాటి శ్రీనివాసరావు మరియు వైస్ ప్రెసిడెంట్ దుద్దుకూరి బూసి బాబు, గ్రామ పార్టీ అధ్యక్షు లు సుబ్బారావు, ఎంపీటీసీ మోపర్తి శ్రీనివాసరావు, హెడ్మాస్టర్ నాగేశ్వరావు, పి.ఈ.టి.వినయ్ కుమార్ లు పాల్గొన్నారు. రెండుసార్లు జాతీయస్థాయిలో ఫుట్ బాల్ అనే సందర్భంగా ఆరుసార్లు జిల్లా స్థాయిలో ఫుట్ బాల్ గేమ్స్ ఆడిన సందర్భంగా తాడి బోయిన శ్రీలక్ష్మిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా



ఉప్పలపాడు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు శ్రీ లక్ష్మీ నీ అభినందించారు. ఇంకా జాతీయస్థాయిలో ఫుట్ బాల్ గేమ్స్ ఆడి గ్రామానికి స్కూల్ కి పేరు తేవాలని శ్రీ లక్ష్మి నీ కొనియాడారు.

# ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు దోహదం: కలెక్టరు షాన్ మోహన్



**కాకినాడ,మార్చి 5 (వార్తాప్రభ) :** ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు తమ రోజువారి విధుల్లోని ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్( ఆంధ్రప్రదేశ్ నాన్-గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్) ఆధ్వర్యంలో జిల్లా క్రీడా మైదానంలో రెండు రోజుల పాటు మహిళా ఉద్యోగులకు నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ హాజరై, స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టరు, షాన్ మోహన్, ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ పతాకాన్ని జిల్లా అధ్యక్షుడు గుద్దటి రామ్మోహన్ రావు ఆవిష్కరించారు. అనంతరం క్రీడలు ప్రారంభిస్తూ జిల్లా కలెక్టరు ప్రకటన చేసి, బెలూన్స్ ఎగరవేశారు.అనంతరం 100 మీటర్ల పరుగు పందాన్ని జిల్లా కలెక్టరు..ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి జండా ఊపి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు షాన్ మోహన్ మాట్లాడుతూ ఈ నెల 5, 6 రెండు రోజులు మహిళా ఉద్యోగులు తమ రోజువారి విధులను పక్కనపెట్టి వయసుతో సంబంధం లేకుండా అందరూ ఈ ఆటల పోటీలలో పూర్తిగా నిమగ్నం కావాలన్నారు.ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా కలెక్టరు తెలిపారు. నిత్యం కార్యాలయాల్లోని విధులు,కుటుంబ బాధ్యతలతో మహిళలు ఒత్తిడికి గురవుతూ ఉంటారన్నారు. మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని ఆయన తెలిపారు. శారీరకంగా బలంగా ఉన్నప్పుడే సరైన నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.ప్రతి కుటుంబంలోని ఒక వర్కింగ్ ఉమెన్ ఉంటే ఆ కుటుంబం ఆర్థికంగానే కాకుండా ఇతర విషయాల్లోనూ సంతోషంగా ఉంటుందన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ అధ్యక్షులు జి.రామ్మోహన్ రావు మాట్లాడుతూ 2019 నుంచి మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించడం ప్రారంభించామన్నారు. కోవిడ్ కారణంగా రెండు సంవత్సరాలు ఈ క్రీడా పోటీలు నిర్వహించలేదని ఆయన తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ క్రీడా పోటీల్లో 12రకాల వివిధ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మహిళా ఉద్యోగులను ప్రోత్సహిస్తూ ఈ స్పోర్ట్స్ మీట్ లో మహిళా ఉద్యోగులందరూ పాల్గొనేలా రెండు రోజులు ప్రత్యేకంగా సెలవు మంజూరు చేసినందుకు ఆయన ఈ సందర్భంగా జిల్లా కలెక్టరుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. శ్రీనివాసు,జిల్లా కార్యదర్శి పి. వెంకటకృష్ణ, ఏపీఎన్జీజీవో అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎ.రామానాయుడు, బి.ఆశీర్వాదం,మహిళా విభాగం చైర్ పర్సన్ బి.సుజాత, జిల్లా కోశాధికారి వై.పద్మ మీనాక్షి,మహిళా విభాగం కన్వీనర్ ఎ.దేవి, వివిధ శాఖల ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిని కోరే మహోన్నత వ్యక్తి జి టి టి వెంకటరావు

- జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**విస్సన్నపేట,మార్చి 5 (వార్తాప్రభ) :** నూటికో కోటికో ఒక్కరు లక్కిపోగు వీర వెంకటరావు (జిటిటి) లాంటి వాళ్ళు ఉంటారని పదిమంది మంచిని కోరుకునే వ్యక్తి మన వెంకటరావు అని కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలు మరువలేనిది మహోన్నతమైనవని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. తండ్రి దివంగత ఆనందం స్వాతంత్ర కాలం నుండి కాంగ్రెస్ పార్టీ సానుభూతి కుటుంబం కావడంతో తండ్రి అడుగుజాడల లో నడిచిన వెంకట్రావు ఆనాటి నుండి ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీలోనే కార్యకర్త నుండి ఉన్నత పదవులను పొంది సేవలు అందించడం జరిగిందని వారు చెప్పారు. రాజకీయాలతో పాటు మోటార్ ఫీల్డ్ లో కూడా అత్యధికంగా స్నేహితులు ఉండటం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు అని సర్వత్రా అంటున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి కిరణ్, రాజీవ్ రతన్ ఎం సురేష్ తిరువూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పి శ్రీనివాసరావు జీవన్ బాబు కృష్ణమోహన్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొల్ల వెంకట గురునాధరావు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడ్డల రాంబాబు మాజీ ఎంపీటీసీ పెండెం నాగేశ్వరరావు, విసన్నపేట మండలం మీడియా సంఘం అధ్యక్షులు పి శాంతభూషణం, వైసీపీ నాయకులు వార్డ్ మెంబర్ పిల్లి రాజేష్, సాంబయ్య, నటరాజ్ డి ఈ చక్రవర్తి, ఇ నాగేశ్వరరావు శ్యామ్ తదితరులు వెంకటరావు పార్థివ దేహాన్ని సందర్శించి పూలదండలు వేసి నివాళులర్పించారు.

# ఘనంగా దోమచర్ల జన్మదిన వేడుకలు



**కాకినాడ,మార్చి 5 (వార్తాప్రభ) :** ఏపీ మారీ టైం బోర్డు కార్పొరేషన్ చైర్మన్ దోమచెర్ల సత్య పుట్టినరోజు వేడుకలు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర కార్యాలయంలో ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కర్యదర్శి నామాల ఫణీంద్ర,ప్రశాంత్ చౌదరి,పొన్నాడ సాయి హరీష్,కాకినాడ ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్య ప్రసాద్ ప్రత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్ లు స్థానిక దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. అలాగే ఎమ్మెల్సీలుగా ఆలపాటి రాజా, పేరాబత్తుల రాజశేఖర్ భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా విజయోభవోత్సవం నిర్వహించారు. దోమచర్ల సత్య పుట్టినరోజు వేడుకలలో భాగంగా ఫౌండేషన్ ఏర్పర్చిన అన్న ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజ్ 1013వ రోజు పేదలకు అన్నదానం, చీరలు,ఎండ తీవ్రతలు ఎక్కువగా ఉండటం వల్ల బాటసారులకు ఓఆర్ఎస్ఎల్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నారా లోకేష్ టిడి జనార్ధన్,కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, గుణ్ణం చంద్రమౌళి ఆశీస్సులతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అమలవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మండపాక నాగబాబు, అన్నపూర్ణ, ఫిరోజ్, మండపాక వీర వెంకట సత్యనారాయణ, ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఉపవాస ప్రార్థనలో పాల్గొన్న తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి



**విస్సన్నపేట,మార్చి 5 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని సిఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో సిలువ గట్టు పుణ్యక్షేత్రంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఉపవాస ప్రార్థన కార్యక్రమంలో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వెయ్యి మంది ఒకే సమయంలో ప్రార్థన చేసుకునే విధంగా సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. మతాధిపతులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లె ప్రాంత వాసులకు ఉచిత మెగా మెడికల్ క్యాంపు




**విస్సన్నపేట,మార్చి 5 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని వేమిరెడ్డిపల్లి సొసైటీ బ్యాంకు ప్రాంగణంలో ఉచిత మెడికల్ క్యాంపు ఏడవ తేదీన మానస కృష్ణ భారత్ గ్యాస్( వేమిరెడ్డిపల్లి) నిర్మల సాయి టైల్స్ ,రామ్ సాయి పెయింట్స్ విస్సన్నపేట అధినేతలు స్ఫూర్తి ఎన్జీవో ఫ్రీ మెడికల్ క్యాంపు సహాయ సహకారాలతో అందిస్తున్నట్లు మీడియా సమావేశంలో తెలియజేశారు. శుక్రవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు బీపీ, షుగర్, జనరల్ మెడిసిన్, ఎముకలు, కీళు,, ఐ మరియు డెంటల్ విభాగాల డాక్టర్లు అందుబాటులో ఉంటారని సంబంధిత మందులు మరియు ఈసీజీ తోపాటు అత్యవసర మెడిసిన్ అందిస్తారని వారు చెప్పారు. ఈ సదవకాశాన్ని పరిసర ప్రాంతాల గ్రామస్తులు కూడా వినియోగించుకోవాలన్నారు.

# జి.కొండూరు గ్రామ పంచాయితీ కార్యాలయలలో చలివేంద్రం ఏర్పాటు

**చలివేంద్రాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ అరుణ**

**ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు దోహదపడతాయి-ఏటుకూరి**

**జి.కొండూరు,మార్చి 5 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన జి కొండూరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు.గ్రామ సర్పంచ్ మండల అరుణ చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు దోహదపడతాయి-ఏటుకూరి**

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు దోహదపడతాయని పంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు అన్నారు.మార్చి ప్రారంభంలోనే ఎండలు ఎక్కువగా ఉన్నాయనీ,వివిధ



పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలకు దాహార్తిని తీర్చడం కోసం ముందుగానే చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ప్రయాణికులకు కూడా ఈ చలివేంద్రం ఎంతో దోహదపడుతుందని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది,గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్.ఎస్.పి జలాలను వాటా ప్రకారం విడుదల చేయండి

- ఆరుతడి పంటలను రక్షించండి.
- ఇంకా 13 టి.ఎం.సిల నీరు విడుదల చేయాల్సిఉంది
- శాససభలో విజ్ఞప్తి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు




**మైలవరం,మార్చి 5 (వార్తాప్రభ) :** నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ కింద వాటా ప్రకారం సాగునీటిని విడుదల చేయాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు.బుధవారం జరిగిన శాసనసభ సమావేశం లో కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో జోన్ 3 కింద మైలవరం నియోజకవర్గం తో పాటు తిరువూరు, నూజివీడు, తదితర ప్రాంతాలు ఉన్నాయన్నారు.దీనికి సంబంధించి హక్కుగా 32 టీఎంసీ ల ఎన్.ఎస్.పి జలాలు కేటాయించబడ్డాయన్నారు. ఈ ఏడాది వివిధ సందర్భాలలో 18 టి.ఎం.సీల నీరు మాత్రమే విడుదల చేశారని, ఇది కూడా పేరుకు మాత్రమే 18 టి.ఎం.సిల నీరు అని అన్నారు.సాగర్ కాలువ నుంచి విడుదల అయ్యే నీటిలో జరిగే నష్టాలు అన్నింటినీ మనకు వాటా ప్రకారం విడుదల చేసే నీటిలో తగ్గిస్తున్నారన్నారు.ఈ 18 టి.ఎం.సిల నీరు కూడా నికరంగా 12 టి.ఎం.సీల జలాలు కూడా రావడం లేదన్నారు.ఈ 12 టి.ఎం.సిల నీరు కూడా చాలా విడతలుగా విడుదల చేసినందున మొదటి పొలాలకు మాత్రమే సాగునీరు అందుతుందని, చివరి పొలాలకు నీరు అందటం లేదన్నారు.గడచిన ఆగస్టులో వచ్చిన వరదల వల్ల ఈ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా మన వాటా, హక్కు ప్రకారం 13 టీ.ఎం.సీల నాగార్జునసాగర్ ప్రాజెక్టు జలాలు విడుదల చేయాల్సి ఉందన్నారు.ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ముగుస్తోందనీ, ఆరుతడి పంటలకు సాగునీరు అత్యవసరమని పేర్కొన్నారు.ఇదే విషయంపై మంత్రి ని ఈ.ఎన్.సి ని ఇప్పటికే కలిసి విజ్ఞప్తి చేశామన్నారు.ఈ సభ ద్వారా కూడా మరోసారి వారికి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ కృష్ణా జలాలను విడుదల చేసి, జోన్ 3 పరిధిలోని ఆరుతడి సాగునీరు అందించాలని కోరారు.ఈ అవకాశం కల్పించిన శాసనసభ స్పీకర్ కి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# ఆలపాటి రాజాకు అభినందనలు తెలిపిన ఏపీ జేఏసీ

**అమరావతి,మార్చి 5 (వార్తాప్రభ) :** ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత అఖండ మెజారిటీతో కృష్ణా - గుంటూరు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ గా విజయం సాధించిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గుంటూరులోని వారి స్వగృహంలో బొప్పరాజు నాయకత్వంలోని ఏపీ జేఏసీ అమరావతి పారె లక్ష్మి పొన్నూరు విజయలక్ష్మి నాయకత్వంలోని ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగం రాష్ట్ర నాయకత్వాలు వివిధ శాఖాపరమైన సంఘాలతో కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంతటి ఘన విజయానికి ప్రధాన కారణం ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మంచితనం, వారికి ఉన్న అపార అనుభవం అని,గతంలో అనేక పర్యాయాలు ఎమ్మెల్యేగా, మంత్రివర్యులుగా పని చేసిన అనుభవంతో తప్పకుండ ఉద్యోగులకు అండగా నిలబడతారనే గొప్ప నమ్మకంతో కృష్ణా గుంటూరు ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఉద్యోగులు వారికి ఇంతటి విజయాన్ని చేకూర్చటంలో భాగస్వామ్యం అయ్యారని వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు. అందుకు ప్రతిగాఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తనకు ఇలాంటి ఘనమైన విజయాన్ని అందించిన ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఉద్యోగులందరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతూ, ఉద్యోగులు తనపై పెట్టుకున్న అపారమైన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి తప్పక సంపూర్ణ సహాయ సహకారాలు అందజేస్తామని వారు ఈ సందర్భంగా ఏపీ జేఏసీ అమరావతి నాయకత్వాలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కోశాధికారి కనపర్తి సంగీతరావు,ఆర్గనైసింగ్ సెక్రటరీ బి.కిషోర్,రాష్ట్ర ప్రభుత్వ డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సంసాని శ్రీనివాసరావు,ఏపీ క్లాస్ 4ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మల్లేశ్వరరావు,మహిళా విభాగం ఛైర్పర్సన్ పారె లక్ష్మీ,ప్రధాన కార్యదర్శి పొన్నూరు విజయలక్ష్మి, అసోసియేట్ చైర్పర్సన్ సైకం శివ కుమారి రెడ్డి, కోశాధికారి జి.సాయి లక్ష్మీ,రాష్ట్ర సెక్రటరీ రాచకొండ వెంకమ్మ, ఏపీ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.అనుపమ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయూబ్, గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల అరలయ్య,కోశాధికారి జి.జ్యోతి, మునిసిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టి.నాగేశ్వరరావు, ఏపీ పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జనకుల శ్రీనివాసరావు, ఏపీ జేఏసీ అమరావతి ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల నాయకత్వం గుంటూరు జిల్లా అధ్యక్షులు పి.కిరణ్ కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలుభువనేశ్వరి, బాపట్ల జిల్లా అధ్యక్షులు సి.హెచ్.సురేష్ బాబు, మహిళా విభాగం అధ్యక్షురాలు రజని,ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బత్తిన రామకృష్ణ, ఏపీ ఆర్ఎస్ ఏ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాస్, కృష్ణా జిల్లా అధ్యక్షులు శ్యాంనాథ్,రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు ఆంజనేయ ప్రసాద్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మధు, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నాయకులు రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# రెడ్ క్రాస్ సేవలు విస్తరించాలి

- స్టేట్ చైర్మన్ రామారావు పిలుపు
- యువతకు ప్రత్యేక కార్యక్రమాలు
- రక్తదానం పై అపోహలు పోగొట్టాలి

**విజయవాడ,మార్చి 5 (వార్తాప్రభ) :** ప్రజలకు సేవలు అందించే విషయంలో ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని రెడ్ క్రాస్ స్టేట్ చైర్మన్ రామారావు సూచించారు. ఇప్పటికే విభిన్న కార్యక్రమాలు చేపడుతూ ముందుకెళుతున్న ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ మరిన్ని వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన కోరారు. ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సమావేశం బుధవారం విజయవాడలో డాక్టర్ సమరం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రెడ్ క్రాస్ స్టేట్ చైర్మన్ రామారావు మాట్లాడుతూ రాబోయే కొద్ది రోజుల్లోనే ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వివిధ కమిటీలను వేయాలని, ప్రజలకు అవసరమైన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా ప్రజల ప్రాణాలకు అవసరమైన రక్తదానాన్ని అందించే విషయంలో ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించడానికి రెడ్ క్రాస్ సొసైటీ కృషి చేయాలని ఆయన కోరారు. యువతరానికి కావాల్సిన హెల్త్ అవేర్నెస్ కార్యక్రమాలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు. రాజధాని నగరంలో రెడ్ క్రాస్ సొసైటీ సేవలను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఎంతో సేవా భావంతో ప్రజల అవసరాలను



గుర్తించి ముందుగానే రెడ్ క్రాస్ సొసైటీ ప్రణాళికబద్ధం గా సేవలు అందించాలని ఆయన కోరారు. అత్యవసర సమయంలో మేము ఉన్నామంటూ రెడ్ క్రాస్ ముందుండి ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు. డాక్టర్ సమరం మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఇప్పటికే వినూత్నమైన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తుందని వివరించారు. వరదల్లోనూ, కరోనా సమయంలోను రెడ్ క్రాస్ సొసైటీ అందించిన సేవలు మరువలేనివని ఆయన వివరించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవలను అందించటానికి ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ప్రాణాలకు అబద్ధంగా ముందుకెళ్లతోందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు రామచంద్రరాజు డాక్టర్ వెలగా జోషి పాల్గొన్నారు.

## బచ్చగాళ్ళ బద్మాష్ వేషాలు!!

- ఇద్దరూ ఆకతాయిలను పట్టుకున్న షీ టీం
- పోలీస్ స్టేషన్లో తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 5 (వార్తాప్రభ ప్రతినిధి)**బచ్చగాళ్ళ బద్మాష్ వేషాలు చూసి ఇద్దరూ ఆకతాయిలను పట్టుకున్నది పెద్దపల్లి షీ టీం. ఈ మేరకు బుధవారం ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద అమ్మాయిలను వేధిస్తున్న ఇద్దరినీ పట్టుకొని వాహనాన్ని స్వాధీన పరుచుకుని పోలీస్ స్టేషనుకు తరలించారు. అనంతరం తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చినట్లు ప్రకటనలో వివరాలను వెల్లడించారు. అత్యవసర సమయంలో డయల్ 100, వేధింపుల ఫిర్యాదులకై షీ టీం నెంబర్ 6303923700 సంప్రదించాలని సూచించారు.

## తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గా మోహన్ బైరాగి, వెంకటాచారి





**జవహర్ నగర్, మార్చి,05:(వార్తా ప్రభ)**హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో మంగళవారం జరిగిన తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం లో రాష్ట్ర అధ్యక్షులు గా మోహన్ బైరాగి, ప్రధాన కార్యదర్శి గా వెంకటాచారి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గత ముప్పై సంవత్సరాలు గా ప్రజా ఉద్యమాలలో, ప్రజా సాంస్కృతిక రంగం లో, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో కీలక భూమిక పోషించిన మోహన్ బైరాగి, వెంకటాచారి,నేడు తెలంగాణ పునరనిర్మాణమ్, మరియు కళాకారుల సమస్యల పై మరింతగా కృషి చేయాలని శ్రమశక్తి అవార్డు గ్రహీత కామల్ల ఐలన్న,కవి గాయకుడు ఓ యూ జె ఎ సి నాయకులు నలిగంటి శరత్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత: శంభీపూర్ క్రిష్ణ



**దుండిగల్ మార్చి 5 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లో బుధవారం శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామివారి కళ్యాణము జాతర మహోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ... అంగరంగ వైభవంగా జరుగుతున్న బోనాల జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బాపునగర్ లో సీసీ రోడ్ల శంకుస్థాపన



**కుత్బుల్లాపూర్ మార్చి 5 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లాపూర్ పరిధిలోని బాపు నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బందికి గురి అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించారు. ఈ సందర్భంగా వారి సమ్యసపై స్పందించి మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 24,50,000 రూ మంజూరు చేయించి బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం బస్తి వాసులు కొలన్ హనుమంత్ రెడ్డి ని శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెంటయ్య, గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్దయ్య ,ఆగమయ్య, జెస్సి, ఈశ్వర్, వీరేష్ , మల్లికార్జున్ రావు, బాపు నగర్ కాలనీ అధ్యక్షులు జగదీష్ గౌడ్, డివిజన్ నాయకులు ఎండీ . జాకీర్, రాధాకృష్ణ, ఖయుమ్, ప్రదీప్, రాజు గౌడ్ మహిళ నాయకురాలు ఏ -బ్లాక్ ప్రధాన కార్యదర్శి అశ్విని, డివిజన్ మహిళ అధ్యక్షురాలు సుజాత, జ్యోతి, లత, సంగీత, మమత, హైమావతి రెడ్డి, సంగమ్మ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**వేములవాడ, మార్చి 5 (వార్తాప్రభ)** వేములవాడ అర్బన్ మండలం కోడుముంజ గ్రామంలో రేణుక ఎల్లమ్మ జమదగ్నిలా కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు..

# ఇంటర్ పరీక్ష కేంద్రాలు పరిశీలన!!

- సెంటర్స్ వద్ద బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్
- ఎగ్జామ్ పేపర్స్ వెంట ఎస్కార్ట్ కంపల్సరీ
- రామగుండం సీపీ శ్రీనివాస్





**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 5 (వార్తాప్రభ ప్రతినిధి)**ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామ్స్ ప్రారంభమైన నేపథ్యంలో బుధవారం గోదావరిఖనిలోని పలు పరీక్ష కేంద్రాలను రామగుండం సీపీ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మీడియాతో మాట్లాడుతూ.....ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. పరీక్షలు జరిగే సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలన్నారు. ఎగ్జామ్ సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని అన్నారు. పోలీస్ స్టేషనులో నుంచి పరీక్ష పత్రాలు పరీక్ష కేంద్రానికి వెళ్లే సమయంలో కానిస్టేబుల్ తప్పనిసరిగా ఎస్కార్ట్ ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సీపీ తెలిపారు. పరీక్ష సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# ఎన్టీపీసీలో సేఫ్టీకి అధిక ప్రాధాన్యత!!

- సురక్షితమైన పద్ధతిలో విధులు నిర్వర్తించాలి
- భద్రత విభాగం ఆధ్వర్యంలో భద్రత ర్యాలీ
- ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్టు హెడ్ చందన్ కుమార్ సమంత






**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 5 (వార్తాప్రభ ప్రతినిధి)** ఎన్టీపీసీలో సేఫ్టీకి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్టు హెడ్ చందన్ కుమార్ సమంత తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎన్టీపీసీలో భద్రత విభాగం ఆధ్వర్యంలో భద్రత ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ హెడ్ సమంత మాట్లాడుతూ.....సురక్షితమైన పద్ధతిలో పనులు నిర్వహించాలని ఉద్యోగులకు, అధికారులకు సూచించారు. రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్ట్లో భద్రతకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పని స్థలాల్లో నిర్లక్షంగా ఉండకుండా భద్రతా చర్యలు పాటిస్తూ విద్యుత్ ఉత్పత్తి చేపట్టాలని కోరారు. పరిశ్రమలో భద్రత యొక్క ప్రాముఖ్యత, మానవ నిర్లక్ష్యం, తప్పిదాలను నివారించగలిగే అవగాహన గురించి మాట్లాడారు. ఈ యొక్క భద్రత ర్యాలీలో ఎన్టీపీసీ ఉన్నత అధికారులు, సుమారు 300 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆదరణతో నేడు నెంబర్ వన్ యూనియన్ గా టీడబ్ల్యూజేఎఫ్

### టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన








**కుత్బుల్లాపూర్ మార్చి 5 (వార్తాప్రభ)** : రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా ఏర్పడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జర్నలిస్టుల ఆదరణతో నేడు నెంబర్ వన్ యూనియన్ గా బలపడిందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. బుధవారం మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజుల రామారం సర్కిల్ పరిధి నల్లగుట్ట నరసింహస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం, మరోవైపు దాడులు, అవమానాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తి నైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్థవంతంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రజల, పాత్రికేయుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షాన కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ..., తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సివుందని, హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ జరుపబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డమీది అశోక్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్.కె సలీమా, తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గుమ్మడి హరి ప్రసాద్, రోజారాణి, నియోజకవర్గం కార్యదర్శి శంకర్, గోవిందరావు, డప్పు రామస్వామి, శివపార్వతి, దామెర జగదీష్ గుప్తా, దుర్గారావు, వీరేష్ ముదిరాజ్, సంజీవ్ కుమార్, శివకుమార్, సత్యనారాయణ, మంజుల రెడ్డి, వెంకట్, బాలరాజు, కావలి మోహన్, శివకుమార్ గౌడ్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధిలో టీఎన్జీవోలు భాగస్వామ్యం కావాలి.

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , మార్చి 5 (వార్తాప్రభ)** జిల్లా అభివృద్ధి ప్రజల ఆకాంక్ష అయితే.. సమగ్ర అ భివృద్ధి మీ బాధ్యత అని టీఎన్జీవోస్ నాయకులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కలెక్టర్ చేతుల మీదుగా ఆ సంఘ నూతన డైరీ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ.. మారుతున్న పరిస్థితులకనుగుణంగా, భవిష్యత్ అవసరాలను దృష్టి లో ఉంచుకుని జిల్లాల పరిధిలోని మున్సిపాలిటీలను, గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి పరుచుకోవడానికి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని, జిల్లా సమ్మిళితాభివృద్ధిని కొనసాగించేలా విస్తృత పరిధిలో ఒక సమీకృత విధానాన్ని రూపొందించుకోవాలని, జిల్లా అభ్యున్నతికి సలహాలు సూచనలు ఇవ్వాలని టీఎన్జీవోస్ నాయకులను కోరారు. ప్రధానంగా రైతులకు సాంకేతికతను అవలంబించడంపై మెరుగైన అవగాహన కల్పించడానికి విజ్ఞాన ప్రదర్శనలను నిర్వహించాలని, వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రవేశపెట్టడానికి మరియు విస్తరించడాని కి ప్రభుత్వం కట్టుబడి ఉందని కలెక్టర్ అన్నారు. టీఎన్జీవో సంఘం తరపున వ్యవసాయ రంగం బలోపేతం కోసం అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడానికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో టి ఎన్ జి ఓ జిల్లా అధ్యక్షులు అమరనేని రామారావు, కార్యదర్శి సాయి భార్గవ్ చైతన్య మరియు జిల్లా కార్యవర్గం పాల్గొన్నారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## చిన్నారుల అవసరాలకై ప్యాకెట్ మనీ!!

- "జ్యోతి గాంధీ" ఫౌండేషన్ నిరుపేదల ఆపన్న హస్తం
- సేవా ప్రపంచంలో అశ్రిత గాంధీ బర్త్ డే వేడుకలు





**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 5 (వార్తాప్రభ ప్రతినిధి)** చిన్నారుల అవసరాలకై ప్యాకెట్ మనీ అందజేయడం ప్రశంసనీయమని పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం జ్యోతి గాంధీ ఫౌండేషన్ చైర్మన్ ఆశ్రిత గాంధీ జన్మదిన వేడుకలు గోదావరిఖని హనుమాన్ నగరులో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా జరిగాయి. చిన్నారుల నడుమ కేక్ కట్ చేసి పాకెట్ మనీ అందజేశారు సంస్థ ఫౌండర్ దయానంద్ గాంధీ. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ...... "జ్యోతి గాంధీ" ఫౌండేషన్ నిరుపేదల ఆపన్న హస్తంగా నిత్యం సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. ఎందరికో మార్గదర్శకంగా నిలుస్తున్న ఫౌండేషన్ సేవలు రోజురోజుకు విస్తరిస్తూ ఎంతోమంది అవసరాలను తీరుస్తుండడం వెలకట్టలేని సర్వీస్ అని కొనియాడారు. సేవా ప్రపంచంలో అశ్రిత గాంధీ బర్త్ డే వేడుకలు జరుపుకోవడం.... ఆ నేపథ్యంలో నిరుపేద విద్యార్థులకు ప్యాకెట్ మనీ అందజేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్, టీచర్, పాత్రికేయులు వడ్డేపల్లి దినేష్, గడ్డం సంతోష్ రాజ్ , సదానందం తదితరులు పాల్గొన్నారు.

## 2025 స్టార్ మహిళ పోస్టర్ ఆవిష్కరణ!!

- ఉమెన్స్ డే సందర్భంగా ఆటల పోటీలు
- 'విన్నర్స్'కి క్యాష్ ప్రైజ్, బహుమతులు
- బిజెపి లీడర్ కందుల సంధ్యారాణి



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 5 (వార్తాప్రభ ప్రతినిధి)**2025 స్టార్ మహిళ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం గోదావరిఖనిలోని బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగినది. పోస్టర్ ఆవిష్కరించిన బిజెపి లీడర్ కందుల సంధ్యారాణి కార్యక్రమ వివరాలను తెలిపారు. మార్చి 8వ తేదీన మార్కండేయ కాలనీలోని బృందావన్ గార్డెన్స్ లో ఉమెన్స్ డే సందర్భంగా మహిళలకు ఆటల, పోటీలు.... అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, విజేతలకు క్యాష్ ప్రైజ్ తో పాటుగా బహుమతులు సైతం అందజేయనున్నట్లు, ఆసక్తి గలవారు 7396009291, 9963097871, 9502436368 నెంబర్లలో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

### - డిఈఓ గా పంతం రోహన్, హెచ్ ఎం సుష్మిత



**దంతాలపల్లి ఏప్రిల్ 5(వార్తా ప్రభ)** మండలంలోని వేములపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలోబుధవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు సందర్భంగా డిఈ ఓ గా వ్యవహరించిన విద్యార్థి పంతం రోహన్ మాట్లాడుతూ, స్వయం పరిపాలనా సందర్భంగా ఈ బాధ్యత నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని,భవిష్యత్తు లో ఉన్నత చదువులు చదివి,ఉన్నత శిఖరాలకు చేరుకోవడమే మా లక్ష్యం అని అన్నారు, అదే విధంగా మా పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమం లో నాతో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గా వ్యవహరించిన విద్యార్థులకు శుభకాంకాంక్షలు తెలుపారు,ఈ అవాకాశం ఇచ్చిన ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి,ఉపాధ్యాని ఊధ్యాయులు వెంకన్న,మల్లయ్య, అనిల్,భవాని,రజిత,లకు ధన్యవాదాలు తెలియజేశారు, ఈ స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలుగా గుండగాని సుస్మిత,ఉపాధ్యాయులు గా తే జశ్విని దీపిక,అభినయ్, తేజస్,మనోహార్,మణికంఠ సూద్దార్థ,సాక్షత్, రాజు తదితరులు పాల్గొన్నారు

# ఎడిటోరియల్

## తగ్గినట్టే తగ్గి.. కూటమి దూకుడు.. రీజనేంటి ..!

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి.. 9 నెలలు అయింది. తొలి నాళ్లలో వైసీపీ నాయకులపై కత్తికట్టి నట్టు కేసులు నమోదయ్యాయి. సుమారు 4 నెలల పాటు.. ఈ హవా కొనసాగింది. అంతేకాదు.. ఎక్కడికక్కడ వైసీపీ నాయకులను కూడా కట్టడి చేశారు.దీంతో వైసీపీ నాయకులు బయటకు రావాలంటేనే భయ పడిన పరిస్థితి ఉంది. ఇక, ఆ తర్వాత.. కోర్టుల నుంచి కొంత అభ్యంతరం వ్యక్తమైంది. ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండానే అరెస్టు చేస్తున్నారని.. అరెస్టు చేసిన వారిని ఎక్కడికి తరలిస్తున్నారని కూడా .. ప్రశ్నించింది.దీంతో గత మూడు మాసాలుగా రాష్ట్రంలో అరెస్టులు, కేసుల పరంపర తగ్గిందనే చెప్పాలి. దీంతో వైసీపీ దూకుడు పెరిగింది. వైసీపీ నాయకులు కూటమి సర్కారుపై విమర్శలు చేయడం ప్రారంభించారు. అంతేకాదు.. తిరిగి మళ్లీ వైసీపీ పుంజుకుంటోందన్న సంకేతాలు కూడా వచ్చాయి. అంతే.. ఒక్కసారిగా మళ్లీ కేసులు-అరెస్టులతో కూటమి సర్కారు కొరడా ఝుళిపించడం ప్రారంభించింది. పోసాని కృష్ణ మురళి తో ప్రారంభమైన ఈ వ్యవహారం.. ఇప్పుడు మాజీ మంత్రి రజనీ వరకు వచ్చింది.ఇలా.. తగ్గినట్టే తగ్గి. కూటమి దూకుడు పెంచడంతో వైసీపీ నాయకులు మళ్లీ తెరమరుగు అయ్యే పరిస్థితి వచ్చింది. ప్రస్తుతం ఉన్న అంచనాల ప్రకారం.. చాలా మంది కీలక నాయకులపై త్వరలోనే కేసులు నమోదయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. వీరిలో అంబటి రాంబాబు, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, బొత్స సత్యనారాయణ కూడా ఉన్నారని కూటమి నాయకులు చెబుతున్నారు. అయితే.. వీరిపై ఎలాంటి కేసులు ఉన్నాయో చూడాలి. కానీ.. రాష్ట్ర వ్యాప్తంగా కేసులు ఉన్నాయని కూటమి నేతలు చెబుతున్న మాట.ఇక, కూటమి నాయకులు ఈ దూకుడు పెంచడానికి కారణం ఏంటనేది కూడా.. రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు పూర్తయిన తర్వాత.. సహజంగానే అంతో ఇంతో వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది. దీనిని మరింత పెంచకుండా ఉండాలన్న వ్యూహంతోపాటు.. ఇక, అంతా అయిపోయింది.. కూటమి తమను ఏమీ చేయలేదన్న ధీమాతో ఉన్న నాయకులకు సరైన ట్రీట్‌మెంటు ఇవ్వాలన్న ఉద్దేశం అయి ఉంటుందన్న విశ్లేషణలు కూడా వస్తున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## పెద్దకర్మ కార్యక్రమంలో ఎంపీపీ తూమాటి




**చేజర్ల మార్చి 05 (వార్తాప్రభ)** మండలంలోని తిరుపతినాయుడుపల్లి గ్రామ నాయకులు నూతక్కి అంకయ్యనాయుడు తండ్రి ఇటివల మృతి చెందడంతో బుధవారం పెద్దకర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేజర్ల మండల పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి జడ్పీటీసీ పీర్ల పార్థసారథి పోలంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తేళ్ల శేఖర్ రెడ్డి ఉగ్గుముడ్డి వేణురెడ్డి ఒంటెర్ సుధీర్ రెడ్డి పుట్టుపల్లి శ్రీను హాజరై ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## ఘనంగా శివ బాజీ పుట్టినరోజు వేడుకలు



**విస్సన్నపేట మార్చి 5 (వార్తాప్రభ ప్రతినిధి)**స్థానిక పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు అనుమోలు శివ బాజీ జన్మదిన ఉత్సవ వేడుకలను ఎన్డీఏ కూటమి పార్టీల సభ్యులు ఘనంగా నిర్వహించారు. తొలిత కేకు కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ,జనసేన, బిజెపి పార్టీల నాయకులు పాల్గొన్నారు. రుచి రెస్టారెంట్ నందు కూడా బాణాసంచాల సందడిలో కేకు కట్ చేసి ఘనంగా జన్మదిన మహోత్సవంలను జరిపారు.

## బామ్మ మేలి సూక్తులు



పట్టుదల కల్గియుండి
మెట్టు మెట్టు ఎదగాలి
వట్టి మాటలు వదిలి
చెట్టు మేలు చేయాలి
అట్టడుగు వర్గాలను
పట్టి పైకి తీయాలి
గట్టి పనులు చేస్తూ
గట్టులాగ ఉండాలి
వెన్న గుణం కావాలి
వెన్నెల్లా కురియాలి
మట్టిలో మాణిక్యమై
మిట్ట మీద నిలవాలి
పిట్టలా విహరిస్తూ
ఎట్టి స్థితినైనా
జట్టుగా సమకూడి
నెట్టుకుని రావాలి

**-గద్వాల సోమన్న**
,ఎమ్మిగనూరు

# హెల్మెట్ మాకోసం పెట్టుకోవడం కాదు..మీ కోసం మీ కుటుంబ సంక్షేమం కోసమే పెట్టుకోండి

● మీ ప్రయాణాలు ఇబ్బందులు లేకుండా చేయడానికి మేము పడుతున్న శ్రమకు తగిన ఫలితాలు దక్కనివ్వండి ● వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏ సి పి రామచంద్రరావు హితవు



**విజయవాడ పశ్చిమ మార్చి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మీరంతా మీ మీ సంక్షేమం, మీ కుటుంబాల సంక్షేమం కోసం హెల్మెట్ దరించాలని పోలీసులు కోసమే దరిస్తున్నామనే ఆలోచనలు పక్కన పెట్టండని విజయవాడ వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏ సి పి రామచంద్రరావు హితవచనాలు పలికారు. హెల్మెట్ వినియోగించడం పోలీసులు జరిమానాల నుండి తప్పుకోడానికే అనే అభిప్రాయం చాలా మందిలో సహజంగానే ఉంటుందని ఆ ఆలోచనలు నుండి బయటకు రావాలని ఆయన కోరారు. అంతే గాకుండా ఇంటినుంచి బయటకు వచ్చేటప్పుడు పనులు ముగించుకొని తిరిగి మీరంతా క్షేమంగా ఇంటికి చేరేందుకు తాము ఎండల్లో వనల్లో పడుతున్న శ్రమకు తగిన ఫలితాలు దక్కాలంటే మీరంతా హెల్మెట్ ధరించాలని ఏ సి పి పిలుపునిచ్చారు. ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ లేనివారికి జరిమానలు విధించే విషయంలో కాస్తంత విరామం ఇచ్చిన విషయం తెల్సిందే. ఈ క్రమంలో ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్న కుమార్ ఆదేశాలు మేరకు వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏ సి పి రామచంద్రరావు బుధవారం ప్రకాశం బ్యారేజీ వద్ద ద్విచక్ర వాహన చోదకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపేవారిని తన సిబ్బందితో నిలువరించి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. రోడ్డు ప్రమాదం వల్ల దురదృష్టవశాత్తు ఎవ్వరైనా అకాలామృత్యువాత పడితే కుటుంబ ఎదుర్కొనే ఇబ్బందులు వివరించారు. ఒక్క నిర్లక్ష్యం వల్ల ఎంతమంది మనోవేదనకు గురౌతున్నారో తెలిపారు. అడా మగా తేడా లేకుండా అందరూ రోడ్డు ప్రమాదాల్లో నిండు ప్రాణాన్ని ఫణంగా పెట్టడం అవసరమా ఆలోచించండని హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ సి పి తో పాటుగా వన్ ట్రాఫిక్ సి ఐ ఉమామహేశ్వరరావు, ఎస్ ఐ శ్రీధర్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవికాలంలో తాగునీటి ఎద్దడి ఉండకూడదు

**విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ మార్చి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వేసవికాల ంలో ప్రజలకు త్రాగునీటి సరఫరా లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా కృష్ణలంక ప్రాంతంలో గల 20, 21, 22 డివిజన్లో పర్యటించి . మెట్ల బజార్ చివరనున్న బోరు పంపు పరీక్షించారు, వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటి సరఫరా లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అధికారులందరూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రస్తుతం ఉన్న త్రాగునీటి బోర్లు పనిచేస్తున్నాయా లేదా వంటి విషయాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. కృష్ణలంకలోని స్వర్గపురి ప్రాంతం మొత్తం పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, ప్రజలకు అవసరమైన వసతులన్నీ కల్పించాలని, ప్రాంతం మొత్తం పరిశుభ్రంగా ఉంచాలని, ఘాట్లను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అక్కడ జరుగుతున్న రేనోవషన్ పనులను సత్వరమే పూర్తి చేయాలని, ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉంచాలని ు. తదుపరి ఏపీఎస ్ఆర్ఎం స్కూల్ వద్దగల అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. అధికారులు అందరూ ప్రతి రోజు అన్న క్యాంటీన్ ను పరిశీలించాలని , ఎటువంటి మరమ్మతులు ఉన్న వెంటనే సరి చెయ్యాలని, ఆహార నాణ్యతలో ఎటువంటి లోపం ఉండరాదని, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్ ) పి. సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, బయాలజిస్ట్ సూర్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మార్జిన్ మనీ పేరుతో ఔట్సోర్సింగ్ కార్మికులను దోచుకోవద్దు

● కార్పొరేషన్ ద్వారానే జీతాలు చెల్లించాలి ● మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా



**విజయవాడ పశ్చిమ మార్చి 5 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఔట్సోర్సింగ్ కార్మికుల జీతాలలో మార్జిన్ మనీ పేరుతో దోచుకుంటున్నారని తక్షణం ఏ విధమైన కటింగులు లేకుండా నగరపాలక సంస్థ ద్వారానే వారి జీతాలను చెల్లించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం 44వ డివిజన్ లోని శానిటరీ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పేర్కొంటూ ప్రతినెల ఔట్సోర్సింగ్ కార్మికుల జీతాల నుండి ఒక శాతం మార్జిన్ మనీ పేరుతో సుమారు 225 రూపాయలు వరకు కోత విధించబడుతున్నదని అన్నారు. రానున్న కాలంలో కాంట్రాక్టు వ్యవస్థను తీసుకువచ్చి నాలుగు పర్సెంట్ మార్జిన్ మనీ చెల్లించాలని చూస్తున్నారని అన్నారు. దీని ప్రకారం ప్రతి నెల 900 రూపాయలు కమిషన్ కార్మికుడు చెల్లించుకోవలసి వస్తున్నదని తెలిపారు. నగరపాలక సంస్థ నుండి పనులు చెప్పి పనులు చేయించుకునేటప్పుడు, నగరపాలక సంస్థ ద్వారానే జీతాలు ఇస్తున్నప్పుడు మధ్యలో దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా నగరపాలక సంస్థ ద్వారానే ఔట్సోర్సింగ్ కార్మికుల జీతాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# సందడే సందడిగా సుస్వరాల సరాగాలు

**తమ తమ ప్రావీణ్యాన్ని చాటుకున్న మహిళా మణులు**








**విజయవాడ పశ్చిమ మార్చి 5 (వార్తా ప్రభ ప్రతినిధి)**అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బుధవారం కేబీఎన్ కళాశాల ప్రాంగణంలో ఎస్ కే పి వి హిందూ హైస్కూల్స్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంత్యాక్షరి పోటీల్లో మహిళా మణులు తమ తమ ప్రావీణ్యాన్ని చాటుకున్నారు. ఆద్యంతం సరదాగా, సందడే సందడిగా సాగింది. హిందూ హై స్కూల్ కమిటీ అనుబంధ విద్యాసంస్థల్లోని మహిళా ఉద్యోగులకు నిర్వహించిన ఈ పోటీల్లో మొత్తం 15 జట్ల నుంచి 150 మంది మహిళలు పాల్గొన్నారు. అలనాటి పాత చిత్రాల నుంచి ఈనాటి చిత్రాల వరకు వచ్చిన పాటల్ని మహిళలు గానం చేసి ప్రతిభను ప్రదర్శించారు. బహుమతి ప్రధానోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హిందూ హై స్కూల్స్ కమిటీ అధ్యక్షుడు టి శేషయ్య మాట్లాడుతూ మహిళల్లో అనంతమైన ప్రతిభ దాగి ఉందని, వారిని ప్రోత్సహిస్తే ఊహించని విజయాలు సాధిస్తారు అన్నారు. తమ గ్రూప్ సంస్థల్లో 70 శాతం మంది మహిళా ఉద్యోగులే ఉన్నారని చెప్పారు. కేబీఎన్ కళాశాల కార్యదర్శి డాక్టర్ టి శ్రీనివాసు మాట్లాడుతూ సృజనాత్మక శక్తి వైవిధ్యం మహిళల్లో ఉన్నత స్థాయిలో ఉంటుందన్నారు. మహిళలేని సమాజం మనుగడ సాధించలేదన్నారు. చిట్టూరి హై స్కూల్ అధ్యక్షుడు ఆనంద రామ సుధాకర్, కార్యదర్శి సామ మణికంత, హిందు హై స్కూల్ కమిటీ కోశాధికారి గోళ్ళ బాబా విజయ్ కుమార్, కమిటీ సభ్యులు మద్ది సుబ్బారావు, ఉసిరిక ఉమామహేశ్వరరావు, డోగిపర్తి సుజాత తదితరులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు మాడుగుల వరప్రసాద్, గుండా గంగాధర్ పోటీలు నిర్వహించారు.

## గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీ పోరిక బలరాం నాయక్.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /మార్చి 5 (వార్తా ప్రభ ప్రతినిధి)** భద్రాచలంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల /కళాశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్. అనంతరం నేరుగా విద్యార్థులతో ముచ్చటించి, వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని రాష్ట్ర గురుకులం కమిషనర్ తో మాట్లాడి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. నాణ్యమైన ఫుడ్ అందించాలని సిబ్బందికి సూచించారు. 40 శాతం డైట్ చార్జీలు, 250 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచింది ఇందిరమ్మ ప్రభుత్వం అని తెలిపారు. పేదోడి పిల్లలు, ధనవంతుల పిల్లల్లా చదవాలి పిలుపునిచ్చారు.

## అసెంబ్లీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు విషయమై మాట్లాడిన ఎమ్మెల్యే తాతయ్య



**జగ్గయ్యపేట మార్చి 5 (వార్తప్రభ )**శాసనసభ సమావేశాలలో బుధవారం జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రస్తావించారు.పేద విద్యార్థుల చదువుల కోసం గతంలో ఎస్ జి ఎస్ కళాశాల 50 సంవత్సరాల నుండి అందుబాటులో ఉంది అని తెలిపారు.గత ప్రభుత్వ కాలంలో ఆ కళాశాలను ప్రైవేట్ కళాశాల గా మార్చడం జరిగిందని అన్నారు.గతంలో వివిధ రకాలుగా బిల్డింగులు ప్రభుత్వపరంగా నిర్మించడం జరిగిందని, ప్రస్తుతం ప్రైవేట్ కళాశాలగా ఎస్ జి ఎస్ కళాశాల మారిపోయిందని వివరించారు.జగ్గయ్యపేట పట్టణ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాలు ఉన్నాయని ఈ స్థలాలలో ఒకదానిని ఎంపిక చేసి పేద విద్యార్థుల సదువు కోసం డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఉప సభాపతిని కోరారు

## కూచి నాగినిని అభినందించిన ప్రముఖులు



**పెనుగంచిప్రోలు మార్చి 5 (వార్తప్రభ)** మండలంలోని ముళ్లపాడు గ్రామానికి చెందిన కూచి నాగని సి ఏ ఫలితాలలో ఆల్ ఇండియా రికార్డులు సాధించడం తో పారామౌంట్ అధినేత వెనిగళ్ళ సురేష్ కుమార్, ఆయన కుమారుదు వెనిగళ్ళ ప్రీతం బాబు, మాజీ ఎంపీటీసీ గూడపాటి శ్రీను, విద్యా కమిటీ చైర్మన్ పి రామకృష్ణ తదితరులు కూచి నాగిని ని ఆమె ఇంటి వద్ద కలిసి సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు కోరారు. వారితోపాటు ఉపాధ్యాయులు, పలువురు ప్రముఖులు కూచి నాగిని ని అభినందించారు.

## వరికోతకు ముందే రైతు సేవా కేంద్రంలో కూపను పొందండి

***మండల వ్యవసాయ శాఖ అధికారి వి.శశిధర్***



**చేజర్ల మార్చి 05 (వార్తాప్రభ)** రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శశిధర్ పేర్కొన్నారు.కోతకు సిద్ధంగా వున్న రైతులు వారి రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సహాయకులను సంప్రదించి షెడులింగ్ చేయించుకొని కూపను పొందాలని ఆయన తెలిపారు.అలాగే ఏ గ్రేడ్ రకం పుట్టికి 19720 రూ సాధారణ రకం పుట్టికి 19550 రూపాయలుగా ఉందన్నారు. మండలంలో 10 కేంద్రాలను ఏర్పాటు చేసి పౌరసరఫరాల సంస్థ వారు ధాన్యం కొనుగోలు చేశారని తెలిపారు ధాన్యం డబ్బులు కూడా త్వరితగతిన రైతుల ఖాతాలో జమ చేస్తారని తెలిపారు నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉంటే తప్పనిసరిగా ధాన్యం కొనుగోలు చేసుకుంటారని తెలిపారు.కావున రైతులు తక్కువ రేటుకు అమ్ముకోకుండా పీపీసీల ద్వారా అమ్ముకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రైతులకు సూచించారు.

## పెద్దకర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మేకపాటి





**ఏఎస్ పేట మార్చి 05 (వార్తాప్రభ)** మండలంలోని హసనాపురం గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు మరియు రాజవోలు సొసైటి మాజీ చైర్మన్ కల్లూరు ప్రభాకర్ రెడ్డి ఇటివల మృతి చెందడంతో బుధవారం హసనాపురం గ్రామంలో పెద్దకర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులతో కలసి హాజరై కల్లూరు ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులతో మేకపాటి మాట్లాడి ధైర్యం చెప్పారు.

# బిల్డర్స్ కన్‌స్ట్రక్షన్ రంగంలో లెటెస్ట్ టెక్నాలజీ అందిపుచ్చుకోవాలి

**ఎపి కన్స్ట్రక్షన్ ఎక్స్ పో- కన్స్ట్రక్షన్ ఇండస్ట్రీ కాన్ క్లేవ్ లో ఎంపి కేశినేనిన శివనాథ్ (చిన్ని)**




**విజయవాడ పశ్చిమ మార్చి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అమరావతి నిర్మాణ విషయంలో సీఎం చంద్రబాబు చాలా విజన్‌తో ముందుకు వెళు తున్నారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయి. ఇందుకు సంబంధించిన టెండర్లు మరో మూడు నాలుగు రోజుల్లో ఓపెన్ చేయబోతున్నారు. ఈ సమయంలో బిల్డర్స్,



కాంట్రాక్టర్స్ కి కన్స్ట్రక్షన్ రంగంలో లెటెస్ట్ టెక్నాలజీ పై అవగావన పెంచే విధంగా ఎపి కన్స్ట్రక్షన్ ఎక్స్ పో నిర్వహించటం చాలా సంతోషంగా వుంది. ఈ ఎక్స్ పో ద్వారా బిల్డర్స్ కన్స్ట్రక్షన్ రంగంలో లెటెస్ట్ టెక్నాలజీ అందిపుచ్చుకుని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడలో ఎస్ ఎస్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా మార్చి 4వ తేదీ నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఏపీ కన్‌స్ట్రక్షన్ ఎక్స్ పోను బుధవారం ఎంపి కేశినేని శివనాథ్ సందర్శించారు. ఈ ఎక్స్ పో కు విచ్చేసిన ఎంపి కేశినేని శివనాథ్ కు ఎక్స్ నిర్వహకులు, షైనీ గ్రూప్ అధినేత షేక్ బాజీ స్వాగతం పలికారు. ఈ ఎక్స్ పో లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎక్స్ పోలో నిర్వహించిన కన్స్ట్రక్షన్ ఇండస్ట్రీ కాన్ క్లేవ్ లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈజీ ఆఫ్ డూయింగ్ కన్స్ట్రక్షన్ బిజినెస్ విత్ యూజ్డ్ టెక్నాలజీ ఇదే ఎక్స్ పో లక్ష్యమన్నారు. అమరావతి రాజధాని ప్రాంతంలోని బిల్డర్స్ కి నిర్మాణ రంగంలో టెక్నాలజీ పై అవగాహన పెంచేందుకు ఈ ఎక్స్ పో చాలా దోహదపడుతుందన్నారు. నిర్మాణ రంగంలో కొత్త విధానాలు వచ్చాయని..ఆ సాంకేతికతను ఉపయోగించుకొని నిర్మాణాలు చేపడితే బాగుంటుందన్నారు. బిల్డర్స్ కాంట్రాక్టర్స్ కి లెటెస్ట్ టెక్నాలజీ ను పరిచయం చేసేందుకు ఇలాంటి ఎక్స్ పోలు మరిన్నీ రావాల్సిన అవసరం వుందన్నారు. ఎపిలో కన్స్ట్రక్షన్ ఇండస్ట్రీ పెరగబోతుంది. రాబోయే కాలంలో రాష్ట్రంలో ఇన్ ఫ్రా ప్రాజెక్టులు మాత్రమే కాకుండా స్టేడియాలు, రెసిడెన్షియల్ ప్రాజెక్టులు రాబోతున్నాయన్నారు. కన్స్ట్రక్షన్ రంగంలో రాష్ట్రానికి హైదరాబాద్ ను మించిన గుర్తింపు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.సి.ఆర్.డి.ఎ చీఫ్ ఇంజనీర్ ఎమ్.శ్రీనివాసరావు, ఐ.జి.బి.సి చైర్మన్ డాక్టర్ సందీపని, సి.ఎఫ్.ఐ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ బాబు, వింటర్స్ ప్రతినిధి ప్రీతిశర్మ, ఐ.ఐ.ఏ ప్రెసిడెంట్ వేణుగోపాల్, ఐ.సి.ఐ డైరెక్టర్ వి.జగదీష్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రఫీ, టిడిపి నాయకుడు మాజీ కార్పొరేటర్ కాకు మల్లిఖార్జున యాదవ్ పాల్గొన్నారు.

## విద్యార్థులలో ఆత్మస్థైర్యం పెంచేందుకే వక్తృత్వ పోటీలు

**టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య శ్రీనివాస్**



**నూజివీడు: మార్చి 5 (వార్తాప్రభ ప్రతినిధి)**నూజివీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవం వారోత్సవాల సందర్భంగా వక్తృత్వ పోటీలు నిర్వహించారు. నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి ప్రసాద్ ఆదేశాల మేరకు, నూజివీడు టౌన్ ఇన్స్పెక్టర్ సత్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా నూజివీడు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో విద్యార్థినులతో వాకృత పోటీలు నిర్వహించబడ్డాయి.ఈ పోటీల్లో "సమాజంలో మహిళా స్థానం", "మహిళా శక్తీకరణ", "మహిళా భద్రత – మన బాధ్యత" వంటి ముఖ్యమైన అంశాలపై విద్యార్థినులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రత్యేక బహుమతులు అందజేయబడ్డాయి. ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్ సత్య శ్రీనివాస్ మాట్లాడుతూ "నేటి సమాజంలో మహిళల పాత్ర అమూల్యమైనదన్నారు. విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో మహిళలు అగ్రగామిగా కొనసాగుతున్నారు. మహిళా భద్రతపై అవగాహన పెంచుకోవడం, సమాజంలో స్వయం స్థాపన సాధించడం అత్యంత అవసరం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసు అధికారులు, ఇతర అతిథులు పాల్గొని విద్యార్థినులకు ప్రోత్సాహం అందించారు. విద్యార్థినులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చాలా ఉపయోగపడతాయని, భవిష్యత్తులో మరిన్ని పోటీలు నిర్వహించనున్నట్టు స్కూల్ యాజమాన్యం తెలియ చేసారు.

## శాంతి ఖని గని లాంగ్ వాల్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాటం

**బెల్లంపల్లి మార్చి 5 (వార్తాప్రభ ప్రతినిధి)** బెల్లంపల్లి శాంతి ఖని గని వద్ద జరిగే లాంగ్ వాల్ ప్రాజెక్ట్ విస్తరణ ప్రజాభిప్రాయ సేకరణకు గ్రామంలోని ప్రజలంతా వచ్చి లాంగ్ వాల్ ప్రాజెక్టు వల్ల మనకు జరిగే నష్టాన్ని సంబంధిత అధికారులకు తెలపాలని లాంగ్ వాల్ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు రామగోని అశోక్ గౌడ్ పిలుపునిచ్చారు. .బుధవారం పెరిక పల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలను కలిసి లాంగ్ వాల్ ప్రాజెక్టు విస్తరణ వల్ల కలిగే నష్టాలను వివరించారు. సింగరేణి అధికారులు గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండనే లాంగ్ వాల్ ప్రాజెక్టు విస్తరణ, ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడంపై రైతులు పూర్తిగా వ్యతిరేకించి అడ్డుకోవాలని వారందరిని కోరారు. ఈ కార్యక్రమంలో లాంగ్ వాల్ వ్యతిరేక సమితి సభ్యులు, రామగౌని అశోక్ గౌడ్, పెట్టెం పోచయ్య, పెట్టెం సత్తయ్య, కుదిరె తిరుపతి, భాకం సుమన్, గోలేటి తిరుపతితో పాటు గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి.

**సిద్దిపేట మార్చి 5 (వార్తాప్రభ ప్రతినిధి:**ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మొదటి పేపర్ పరీక్ష సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రగతి జూనియర్ కాలేజ్, న్యూ జనరేషన్ జూనియర్ కాలేజ్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. ఏ పరీక్ష కేంద్రాల్లో ఎంతమంది విద్యార్థులు గైర్హాజరైనారు, సమయానికి పరీక్ష కేంద్రానికి పరీక్ష కృశ్చన్ పేపర్లు చేరుకున్నాయా, పరీక్ష కేంద్రాల్లో ఇంకేమైనా వసతులు అవసరమో తెలుసుకొని విద్యార్థులు పరీక్ష ప్రశాంతంగా మరియు సౌకర్యవంతంగా రాసేందుకు గాలి, వెలుతురు సరిగా ఉండేలా చూడాలన్నారు. అలాగే అంద దివ్యాంగులు ప్రత్యేక సహాయకుల ద్వారా పరీక్ష రాసేందుకు ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్లకు సూచించారు. ఎండలు అధికంగా ఉన్నందున ప్రతి పరీక్ష కేంద్రం వద్ద చల్లని త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ రెడ్డి ఉన్నారు.

## కరాటే లో శ్రీ చైతన్య విద్యార్థులకు బెల్టులు

**వేములవాడ, మార్చి 5 (వార్తాప్రభ ప్రతినిధి** వేములవాడ పట్టణంలో ఆదివారం ఓకి నావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్ట్ లో ఎల్లారెడ్డిపేట శ్రీ చైతన్య స్కూల్ కు చెందిన8 మంది విద్యార్థులు కరాటే పోటీల్లో అత్యు త్తమ ప్రతిభ కనబరిచి ఎల్లో, ఆరంజ్, బెల్టులు సాధించినట్లు ప్రిన్సిపల్ బి.రాజరెడ్డి . ఎల్లో ఆరెంజ్ బెల్టులు సాధించిన వారిలో ఏ విష్ణు, బి. అక్షిత్, జి. హర్షవర్ధన్ (ఆరెంజ్ ), టి, రిశ్మిత్, కె. భాను ప్రసాద్, సిహెచ్,సిద్దేశ్వర్, రాము ( ఎల్లో) ఉన్నారు. వీరికి ప్రిన్సిపల్ రాజిరెడ్డి, డీన్ విజయ్ కుమార్ , సి బ్యాచ్ ఇంచార్జ్ మహేష్, ఇన్చార్జులు దివ్య, పూర్ణిమ, ఏవో శేఖర్, పి ఈ టి లు బాపురెడ్డి, నరేందర్, మానస, కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్, ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

## పోటాపోటీగా సాగుతున్న మహిళా ఉద్యోగుల క్రీడా పోటీలు

**- మానసిక ఆరోగ్యమే మహిళలకు బలం - ముఖ్య అతిథులుగా ఏపీ ఎన్జీజివో రాష్ట్ర**
**-అధ్యక్షుడు కేవీ శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ.విద్యాసాగర్**





**విజయవాడ :మార్చి 5 (వార్తాప్రభ ప్రతినిధి)**నిత్యం బాధ్యతలతో, కుటుంబ పరమైన ఒత్తిళ్లతో ఉండే మహిళా ఉద్యోగులకు ఆటపాటలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని, మరింతగా బాధ్యతగా వ్యవహరించడానికి చురుకుగా పనిచేయడానికి కావలసిన శక్తినిస్తాయని అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఎన్జీజిఓ రాష్ట్ర మహిళా విభాగం నిర్వహిస్తున్న క్రీడలకు పెద్ద ఎత్తున మహిళా ఉద్యోగుల నుంచి స్పందన రావడం ఆనందంగా ఉందని ఏపీజేఏసీ చైర్మన్ ఏపీ ఎన్జీజీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ శివారెడ్డి అన్నారు. స్థానిక గాంధీ నగర్ ఎన్జీజీవో హెూం లో జరుగుతున్న రెండో రోజు ఉద్యోగుల ఆటలు పోటీల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు మానసిక ధైర్యం, ఆహ్లాదకర జీవితం అవసరమని, ఆ శక్తిని ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా, సంఘం ద్వారా పొందుతారని తెలిపారు. మహిళా ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలను ఎన్జీజీవో సంఘం గతంలోనూ, ఇప్పుడు పరిష్కారం చేసిందని ఇక ముందు కూడా మహిళా ఉద్యోగులు స్వేచ్ఛగా మంచి వాతావరణంలో ఉద్యోగం చేసుకునేలా ఎన్జీజివో సంఘం కృషి చేస్తుందని తెలిపారు. మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఎదుర్కొనే అనేక ఇబ్బందులు అధిగమించడానికి సంఘం వారికి తోడుగా ఉంటుందని తెలిపారు.ఎన్జీజీవో సంఘం నిర్వహిస్తున్న క్రీడోత్సవంలో భాగంగా రెండో రోజైన బుధవారం ఎన్జీజీవో హెూం లో క్యారమ్స్, చెస్ మరియు వ్యాసరచన పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో వివిధ శాఖలకు సంబంధించిన మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.విజయవాడ దండుమూడి రాజగోపాల్ ఇండోర్ స్టేడియంలో జరిగిన షటిల్ బ్యాట్మెంటన్ క్రీడలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ విద్యాసాగర్ ప్రారంభించారు. ఉద్యోగులు, ముఖ్యంగా యువతులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం నాటి కార్యక్రమంలో ఎన్జీజీవో హెూం లో సాయంత్రం 6 గంటల నుండి పాటల పోటీలు మరియు నృత్య పోటీలు నిర్వహిస్తున్నామని, అన్ని పోటీలు లాగానే వీటికి కూడా మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని రాష్ట్ర మహిళా విభాగం చైర్మన్ శ్రీమతి నిర్మల కుమారి కన్వీనర్ శ్రీమతి మాధవి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకునే ముగింపు కార్యక్రమం ఈనెల 8న విజయవాడ ఎన్జీవో హెూం లో జరిగే కార్యక్రమంలో విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందని తెలిపారు. సమావేశాన్ని జయప్రదం చేయాలని, ఈ సమావేశానికి బీసీ సంక్షేమ శాఖమాత్యులు శ్రీమతి సవిత, కమిషనర్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శ్రీమతి రేఖ రాణి ఐఏఎస్, శ్రీ షరీన్ ఐపీఎస్ మహిళా విభాగం నాయకురాలు తదితరులు పాల్గొంటారని, మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## శ్రీసిటీలో జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు వేడుక

**తిరుపతి : మార్చి 5 (వార్తాప్రభ ప్రతినిధి)**పారిశ్రామిక కార్మికుల భద్రత ఆవశ్యకతను గుర్తిస్తూ, శ్రీసిటీలో 54వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు వేడుకను జరుపుకున్నారు. ఇందులో శ్రీసిటీ ఉద్యోగులు, పరిశ్రమల సిబ్బందితో పాటు సమీప పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక ట్రేడ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ భద్రతా జెండాను ఎగురవేసి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఉద్యోగులు, కార్మికులు, సామాన్య ప్రజలకు భద్రత, ఆరోగ్యం, పర్యావరణంపై అవగాహన కల్పించడమే జాతీయ భద్రతా వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. తగు జాగ్రత్తలతో అన్ని స్థాయిలలో భద్రతను ఖచ్చితంగా పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సుస్థిర అభివృద్ధి సాధనలో భద్రతకు మొదటి స్థానం దక్కుతుందన్న ఆయన, కార్మికులు తప్పనిసరిగా వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించడంతో పాటు నిర్దేశిత భద్రతా ప్రమాణాలను అమలు చేయాలని సూచించారు. ఈ ఏడాది జాతీయ భద్రతా మండలి నినాదం 'వికసిత్ భారత్‌కు భద్రత, సంక్షేమం అత్యంత కీలకం' అని తన సందేశంలో



పేర్కొన్న శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఈ లక్ష్యానికి అనుగుణంగా పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి భాగస్వామ్యులందరూ సహకరించాలని కోరారు.శ్రీసిటీ సెక్యూరిటీ విజిలెన్స్ సీనియర్ మేనేజర్ వై.రమేష్ విద్యార్థులనుద్దేశించి రోడ్డు భద్రత గురించి ప్రసంగించారు. వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు శ్రీసిటీ అధికారులు సతీష్ కామత్, వై.రమేష్, మహమ్మద్ అలీ బహుమతులు అందచేశారు. వారం రోజుల కార్యక్రమాలను శ్రీసిటీ సేఫ్టీ మేనేజర్ కె.నరేంద్రబాబు పర్యవేక్షించారు.

## సైబర్ నేరాల, సైబర్ భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి



**జగిత్యాల, మార్చి 5 (వార్తాప్రభ ప్రతినిధి):**సైబర్ నేరాలు, సైబర్ భద్రత పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ నేరాల, సైబర్ భద్రత పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత , సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.సైబర్ నేరాలపై అవగాహన కల్పించి , సైబర్ నేరాలను నివారించడమే జిల్లా పోలీసుల లక్ష్యం అని సైబర్ సెల్ డిఎస్పీ డి.వి రంగా రెడ్డి అన్నారు. అందులో భాగంగా బుధవారం నలంధ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు, సైబర్ క్రైం, షీ టీం పై అవగాహన కల్పించడంలో భాగంగా తెలంగాణ పోలీస్ ఆద్వర్యంలో సైబర్ జాగక్త దివస్ అనే కార్యక్రమం ద్వారా సైబర్ భద్రత తో పాటు సైబర్ నేరాలపై అవగాహన ,నివారణకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ప్రస్తుతండిజిటల్ అరెస్ట్, జాబ్ ఫ్రాడ్, సైబర్ సెలెవరి, సైబర్ స్టాల్ కింగ్, ఏపీకే ఫైల్‌ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు, ఎక్కువగా జరుగుతున్నాయని వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా వాట్సఅప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలి. ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.అదే విదంగా మహిళలు హక్కులు , రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670783 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. అదే విధంగా షీ టీం పని విధానం, పొక్సో ఆక్ట్, ఈవిటీజింగ్, ర్యాగింగ్ పై అవగాహన కల్పించారు.ఈ అవగాహన కార్యక్రమంలో షి టీం ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ ఎస్.ఐ దినేష్, నలంధ డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## క్రైస్తవ సోదరుల పవిత్ర శ్రమ దినాలు (లెంట్ డెస్) ప్రారంభం...



**విజయవాడ పశ్చిమ మార్చి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ క్రైస్తవ సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో 40 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఉపవాస దీక్షల శ్రమ దినాలు బుధవారం ప్రారంభమయ్యాయి.మొగల్రాజపురం లోని ఫాతిమా దేవాలయం ఆర్.సి.యం చర్చ్ లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పెద్ద ఎత్తున క్రైస్తవ సోదరి, సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వాసులకు ఆర్ సి యమ్ ఫాదర్ విభూది రాస్తూ శ్రమ దినాల దీక్షలను ప్రారంభించారు.నేటి నుంచి 40 రోజులపాటు ప్రపంచంలోని క్రైస్తవ విశ్వాసులందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో లెంట్ డేస్ నిర్వహిస్తారని ఆర్.సి.యం ఫాదర్ ప్రకాష్ తెలియజేశారు. శ్రమ దినాల కాలంలో విశ్వాసులు ఉపవాస దీక్షలు చేస్తూ, ప్రార్థనల్లో పాల్గొంటూ, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారనీ ఫాదర్ ప్రకాష్ తెలిపారు. శ్రమ దినాల ప్రార్థనల్లో , ఉపదేశకులు ఫ్రాన్సిస్ ఆర్.సి.యం సంఘ పెద్దలు, మరియ దళ సభ్యులు మరియు పెద్ద ఎత్తున క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

## సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి

**పిఠాపురం మున్సిపల్ కమిషనర్ కనకారావు**



**పిఠాపురం, మార్చి 5, ( వార్తాప్రభ ) :**పిఠాపురం పురపాలక సంఘం, ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువుల వాడకంపై షాపులలో బుధవారం తనిఖీలు నిర్వహించి, సుమారు 100 కేజీల సింగల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ చేసి, రూ.5వేలు వరకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎన్ .కనకారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం ప్లాస్టిక్ మేనేజ్మెంట్ 2016 రూల్స్ ప్రకారం, సింగల్ యూస్ ప్లాస్టిక్ అమ్మడం, వాడకం పూర్తిగా నిషేధించమైనదని, పట్టణ వ్యాపారస్తులు, ప్రజలు సింగిల్ యూస్ ప్లాస్టిక్ అమ్మకాలను, వినియోగం తగ్గించి, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ఆయన్ కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ శానిటరీ ఇన్స్పెక్టర్ పి.ప్రభాకర అప్పారావు సానిటరీ సెక్రటరీలు, మేస్త్రీలు పాల్గొన్నారు.

## నిందితులను పట్టుకోవడంలో జాగిలాల పాత్ర కీలకం

**జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**
**నేర నిరోధక చర్యల్లో జిల్లా పోలీస్ జాగిలాల పనితీరు ప్రశంసనీయం**
**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల, మార్చి 5 (వార్తాప్రభ ప్రతినిధి):**పోలీస్ జగిలాలు నేర పరిశోధన, భద్రతా చర్యలు, మాదకద్రవ్యాల నియంత్రణ, విపత్తు పరిస్థితుల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయని,శిక్షణా సామర్థ్యం వల్ల పోలీసులు విభిన్న ఆపరేషన్లలో వీటిని వినియోగిస్తున్నారని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.జిల్లా పోలీస్ పరేడ్ మైదానం దగ్గర పోలీస్ జగిలాల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక గదులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి కలెక్టర్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... పోలీస్ జాగిలాలకు ఇంతకు ముందు ఎస్ ఆర్ ఎస్ పీ క్వార్టర్స్ లో ఉండేది అక్కడ సరైన వసతులు లేవని జిల్లా ఎస్పీ మా దృష్టికి తీసుకురావడం జరిగిందని వీటికి శాశ్వతంగా గదులను కేటాయించాలని ఉద్దేశంతో వీటిని ప్రారంభించడం జరిగిందన్నారు. వీటి అధిక సామర్థ్యం, విశ్వసనీయత, ప్రత్యేక శిక్షణ కారణంగా పోలీస్ వారికి ఎంతగానో సహాయపడతాయని తెలిపారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. విశ్వాసానికి మారు పేరుగా నిలిచే జాగిలాలు పోలీస్ శాఖకు నేర పరిశోధనలో కీలకంగా మారుతున్నాయిని హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జగిన సమయంలో నిందితులను పట్టించడం, సంఘవిద్రోహులు అమర్చే పేలుడు పదార్థాలను గుర్తించి భారీ ప్రాణ, ఆస్తి నష్టం నివారించడంలో పోలీసు జాగిలాలు అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నాయన్నారు. మాదకద్రవ్యాలు , బాంబులు, ఇతర అనుమానాస్పద వస్తువులను గుర్తించడంలో ఇవి చాలా ఉపయోగకరంగా ఉంటాయిని జిల్లాలో అనేక కేసులను ఛేదించడంలో, ఆధారాల సేకరణలో వీటి పనితీరు ప్రశంసనీయమైనది అని అన్నారు. పోలీస్ జగిలాలకు అధునాతన శిక్షణ, వైద్య సంరక్షణ, తగిన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆరు జగిలాలు ఉన్నాయని, వీటి నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణ పొందిన సిబ్బంది ఉన్నారని వెల్లడించారు.ఈ సందర్భంగా పోలీస్ జాగిలాల కోసం గదులను ఏర్పాటుకు సహాయం చేసిన జిల్లా కలెక్టర్ కు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా శిక్షణ సమయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్ ను సాధించిన డాగ్ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి మెడల్ ను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బీమ్ రావు,డిఎస్పి లు రఘు చంధర్, రాములు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ ఆరిఫ్ అలీ ఖాన్, శ్రీధర్, ఆర్ ఎస్సై లు, డాగ్స్ హాండ్లర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అహంకారానికి ప్యాంట్, షర్ట్ వేస్తే జగన్ రెడ్డిలా ఉంటారు

- చట్టాన్ని ఉల్లంఘించి ప్రతిపక్ష హోదా ఇవ్వాలా?
- ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిని కించపరిచేలా మాట్లాడితే సహించేది లేదు
- ప్రతిపక్షంలో నీతులు, విలువలు గురించి మాట్లాడటం ఆశ్చర్యంగా ఉంది
- ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి హుందాగా, వాస్తవాలు మాట్లాడాలి
- అసెంబ్లీ మీడియా పాయింట్ లో మంత్రి నారా లోకేష్




**అమరావతిః మార్చి 5 (వార్తాప్రభ ప్రతినిధి)** అహంకారానికి ప్యాంట్, షర్ట్ వేస్తే జగన్ రెడ్డిలా ఉంటారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మండిపడ్డారు. అసెంబ్లీ మీడియా పాయింట్ లో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి బాగా ఫ్రస్టేషన్ లో ఉన్నారని నాకు అర్థమైంది. అధికారంలో ఉన్నప్పుడు దౌర్జన్యాలు, అవినీతితో అడ్డగోలుగా వ్యవహరించారు. ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత నీతులు, విలువలు గురించి మాట్లాడటం చాలా ఆశ్చర్యంగా ఉంది. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి హుందాగా, వాస్తవాలు మాట్లాడతారని మేం భావించాం. ఒక వ్యక్తిని కించపరిచే విధంగా జగన్ రెడ్డి మాట్లాడారు. జగన్ రెడ్డి వ్యాఖ్యలు చూసిన తర్వాత ఆయనకు విలువలు లేవని, ఏదీ రాదని అర్థమైంది. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల్ని కలవలేదు, ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత అసెంబ్లీకి రారు. ఎప్పుడూ దూరంగా బతకాలని కోరుకునే వ్యక్తి జగన్ రెడ్డి.ముఖ్యమంత్రి పదవి కోసం తండ్రి శవాన్ని పక్కన పెట్టుకుని సంతకాలు సేకరించిన వ్యక్తి జగన్ రెడ్డి. 2019 ఎన్నికల్లో సొంత బాబాయిని లేపేసి మాపై నిందమోపారు. ఈ రోజు ప్రభుత్వంపైన, బడ్జెట్ పైన, ఉపముఖ్యమంత్రి పవన్ గారిపైన మాట్లాడిన మాటలు చూస్తే చాలా ఆశ్చర్యంగా ఉంది. ఈ రోజు పరదాలు ప్రభుత్వం పోయింది. బూతులు తిట్టే శాసనసభ్యులు కూడా పోయారు. ఎన్నడూ లేనివిధంగా ప్రజలు కోరుకున్నట్లు, ప్రజలకు అవసరమైన వాటిని బడ్జెట్ లో పెట్టాం. ఎన్నికలకు ముందు వైనాట్ 175 అని పదేపదే చెప్పిన వ్యక్తికి ప్రజలు 11 స్థానాలు కట్టబెట్టారు. ప్రజలే మీకు ప్రతిపక్ష హోదా ఇవ్వకూడదని నిర్ణయించుకున్నారు. అది ఇప్పటికీ ఆయన తెలుసుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. జగన్ రెడ్డి వన్ డే ముఖ్యమంత్రి. అసెంబ్లీ సమావేశాల మొదటి రోజు వచ్చి ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని చెప్పి వెళ్లిపోతారు. మళ్లెప్పుడూ కనిపించరు.

**ఉప ముఖ్యమంత్రిని కించపరిచే విధంగా జగన్ రెడ్డి మాట్లాడారు** జగన్ రెడ్డికి ప్రజలు ఎందుకు 11 స్థానాలు ఇచ్చారో ఆలోచించాలి. సొంత చెల్లి, తల్లి, కార్యకర్తలే నమ్మడం లేదని ఆయన ఆలోచించుకోవాలి. బ్యాలెట్ ఎన్నికల్లో కూడా 67 శాతం ఓట్లు కూటమి అభ్యర్థులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు, రాజశేఖర్ గారికి వచ్చాయి. ఈవీఎం అయినా బ్యాలెట్ అయినా గెలుపు కూటమి ప్రభుత్వానిదే. అలాంటిది ఇవాళ గౌరవ ఉపముఖ్యమంత్రి గారిని కించపరిచే విధంగా ఆయన మాట్లాడారు. మొన్నటి ఎన్నికల్లో జగన్ రెడ్డికి వచ్చిన మెజార్టీ ఎంత, పవన్ గారికి ఎంత? వైసీపీ ఎన్నిసీట్లు వచ్చాయి, జనసేనకు ఎన్ని సీట్లు వచ్చాయో జగన్ రెడ్డి ఒకసారి ఆలోచించాలి. అంతేగాని నోరుంది కదా అని తాను అనుకున్నదే కరెక్ట్, అధికారంలో ఉన్నవారిని కించపరిచే విధంగా మాట్లాడతాను, ఎగతాళి చేసే విధంగా మాట్లాడటం చాలా బాధాకరం.

**గత ప్రభుత్వం కనీసం రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేదు** నేడు ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి కార్యక్రమాలు మనం ప్రారంభించుకున్నాం. ఎప్పుడూ రాని విధంగా ఏపీకి పెట్టుబడులు వస్తున్నాయి. టీసీఎస్, ఆర్సెల్లర్ మిట్టల్, ఎన్టీపీసీ గ్రీన్, రిలయన్స్ సీబీజీ ప్రాజెక్టులు కానీ.. ఇలా అనేక పెట్టుబడులు వస్తున్నాయి. గత ప్రభుత్వం కనీసం రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేదు. ఎన్నడూ లేని సంక్షేమం కూడా చేస్తున్నాం. రూ.200 పెన్షన్ ను రూ.2వేలు చేశాం. గత ప్రభుత్వం వెయ్యి పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకుంటే మేం మొదటి నెలలోనే వెయ్యి పెంచాం. వికలాంగులకు రూ.6వేల పెన్షన్ అందిస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి నెలకు రూ.15వేలు కూటమి ప్రభుత్వం అందిస్తోంది. మూసేసిన అన్న క్యాంటీన్లు 198 ప్రారంభించాం. కోటి గ్యాస్ సిలిండర్లు కూటమి ప్రభుత్వం ఉచితంగా అందజేసింది. ఉచితంగా ఇసుక ఇస్తున్నాం. కేవలం లోడింగ్, రవాణ ఛార్జీలు మాత్రమే తీసుకుంటున్నారు. మధ్యాహ్న భోజన పథకం, సంక్షేమ హాస్టల్స్ లో ఫైన్ రైస్ అమలుచేయబోతున్నాం. మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకం అమలుచేయనున్నాం.

**ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిని కించపరిచేలా మాట్లాడితే సహించేది లేదు** వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ నిర్వహించలేదు. డీఎస్సీపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదు. గ్రాడ్యుయేట్ ఎన్నికల తర్వాత మాపై బాధ్యత పెరిగింది. వన్ మ్యాన్ కమిటీ నివేదిక వచ్చిన వెంటనే ఈ నెలలోనే డీఎస్సీ ప్రక్రియ ప్రారంభిస్తాం. ఇచ్చిన ప్రతి హామీ పద్ధతి ప్రకారం అమలుచేస్తున్నాం. ఇప్పటికైనా జగన్ రెడ్డి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి. ఎందుకు 11 సీట్లు వచ్చాయో బేరీజు వేసుకోవాలి. కార్యకర్తల వద్దకు వెళ్లి తన తప్పులు తెలుసుకోవాలి. ఉప ముఖ్యమంత్రి గారు, ముఖ్యమంత్రి గారి గురించి మాట్లాడేప్పుడు ఆలోచించి మాట్లాడాలి. ప్రజలు వారిని గెలిపించారు. ఎవరికీ రాని మెజార్టీలతో గెలిచి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిగా ఉన్నారు. వారిని కించపరిచేలా మాట్లాడితే మేం సహించబోం. మేం కూడా గట్టిగానే మాట్లాడతాం. మేం మిమ్మల్ని వదిలిపెట్టేది లేదు. గౌరవం ఇచ్చిపుచ్చుకోవాలి. ఏదంటే అది మాట్లాడితే వినేది లేదు.

**వైసీపీ హయాంలో ప్రభుత్వ పాఠశాలలకు 12 లక్షల మంది దూరమయ్యారు** అధికారంలో ఉన్నప్పుడు హెలికాప్టర్లలో తిరిగిన జగన్ రెడ్డికి వాస్తవాలు తెలియదు. వైసీపీ హయాంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి దూరమయ్యారు. దీనిపై సమాధానం చెప్పాలి. ఐబీ స్కూల్స్ ఎక్కడా ఏర్పాటుచేయలేదు. వారి నుంచి రిపోర్ట్ తీసుకునేందుకు రూ.5 కోట్లు దుర్వినియోగం చేశారు. టోఫెల్ ఎక్కడా సక్రమంగా అమలుచేయలేదు. సీబీఎస్ఈ స్కూల్స్ తీసుకురాలేదు. సీబీఎస్ఈ పరీక్షల కోసం విద్యార్థులకు మాక్ టెస్ట్ లు నిర్వహిస్తే 90శాతం మంది ఫెయిల్ అయ్యారు. దీంతో నేను భయపడ్డాను. మూడేళ్లు వాయిదా వేసి పిల్లలను సిద్ధం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. వాస్తవాలను జగన్ రెడ్డి తెలుసుకోవాలి. చర్చ జరగాలంటే శాసనసభకు రావొచ్చు కదా.నేడు అసెంబ్లీ పరిసరాల్లో పోలీసుల సంఖ్య తగ్గింది. ఎక్కడా పరదాలు లేవు. ఎవరైనా ప్రశాంతంగా రావొచ్చు. పులివెందుల ఎమ్మెల్యేగా జగన్ రెడ్డికి ఉన్న హక్కులు వినియోగించుకోవచ్చు. హౌస్ కు రావొచ్చు. ప్రజా సమస్యలను ప్రస్తావించవచ్చు.

# నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై తక్షణం దృష్టి సారించండి

***ప్రజా అవసరాల దృష్ట్యా ప్రథమ ప్రాధాన్యతగా నాలా విస్తరణ పనులు.***
***జిహెచ్ఎంసి సి.ఈ. భాస్కర రెడ్డి కి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ సూచన***



**శేరిలింగంపల్లి,మార్చి5 (వార్తాప్రభ):** జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం లో జిహెచ్ఎంసి సిఈ భాస్కర్ రెడ్డి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో మర్యాదపూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ చర్చించారు. ఈ సందర్బంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని రోడ్లు,లింక్ రోడ్ల నిర్మాణం పనులకు నిధులు మంజూరు చేయాలని,మరియు నాలల విస్తరణ పనులకు నిధులు మంజూరు అయ్యేలా చూడలని,గంగారాం చెరువు అలుగు నుండి శంకర్ నగర్ వరకు నాల విస్తరణ పనులు చేపట్టాలని,బక్షి కుంట చేరువు అలుగు నుండి భవాని పురం నాల పనులు చేపట్టాలని,కాజా గూడ పెద్ద చెరువు నుండి ఎల్లమ్మ చెరువు వరకు వయా సాయి వైభవ్ కాలనీ నాల విస్తరణ పనులు త్వరితగతిన పూర్తయేలా చర్యలు తీసుకోవాలని,ప్రజా అవసరాల దృష్ట్యా ప్రథమ ప్రాధాన్యతగా తీసుకొని నాల విస్తరణ పనులు చేపట్టాలని పీఏసి చైర్మన్ గాంధీ ఆదేశించారు.రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని పీఏసి ఛైర్మన్ గాంధీ తెలియచేశారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసే విధంగా ప్రజల మెరుగైన జీవన ప్రమాణాల కోసం,ట్రాఫిక్ రహిత సమాజం కోసం మరిన్ని రోడ్లు,లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలని,అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను,నాలాల విస్తరణ పనులు త్వరగా పూర్తయ్యేలా చూడలని సిఈ భాస్కర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది అని పీఏసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ తెలియచేసారు.దీనికి జిహెచ్ఎంసి సిఈ భాస్కర్ రెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగినది అని,వెంటనే నాల విస్తరణ పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలియచేసారు.అదేవిధంగా సకాలంలో రోడ్లు,అసంపూర్తిగా మిగిలిపోయిన నాల విస్తరణ పనులు పూర్తి అయ్యేలా చూస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడలని,ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని సిఈ భాస్కర్ రెడ్డి తెలియచేసారు.

# కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం

***సైన్స్ పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలి***
***బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ***

**వేములవాడ, మార్చి5 (వార్తాప్రభ):** సైన్స్ పట్ల విద్యార్థులు ఆసక్తిని పెంపొందించుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ అన్నారు.వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వారి ఆధ్వర్యంలో సర్ సివి రామన్ జయంతి సందర్భంగా జాతీయ సైన్స్ ఫెయిర్ వేడుకలను బుధవారం అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, డా. శ్రీనివాస్ డా. పద్మలత హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. . ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిషన్లను ప్రదర్శించగా గైడ్ టీచర్లతో పాటు పాఠశాల ఉపాధ్యాయులకు తోటి విద్యార్థుల తల్లిదండ్రులకు వారు తయారు చేసిన పరికరాలు ప్రయోగాలను ఆ పరికరాల ఉపయోగాలను వివరించారు నేషనల్ సైన్స్ డేను పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, ఇందులో తాము తయారు చేసిన పరికరాలను తోటి విద్యార్థులకు వివరించడం కూడా చాలా కొత్త అనుభూతిని అందిస్తుందని విద్యార్థులు తమ అనుభవాలను వ్యక్తం చేశారు. పాఠశాల కరస్పాండెంట్స్ సన్నిధి వెంకట కృష్ణ, సైన్స్ ఉపాధ్యాయుల లు,తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఎగ్జిబిషన్ ప్రదర్శనను తయారు చేయగలిగామని వారి సూచనలు సలహాలు తమకు ఎంతో ఉపయోగపడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించినందుకు పాఠశాల ప్రిన్సిపల్లు,డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ, డా. శ్రీనివాస్ మాట్లాడుతూ సైన్స్ అంటేనే చీకటి నుంచి వెలిగులోకి తీసుకువెళ్లే సాధనమే సైన్స్ అని తెలిపారు. సైన్సు పట్ల, విద్యార్థులు ఆసక్తిని పెంపొందించుకోవాలని, రాబోయేటటువంటి పదవ తరగతి పరీక్షలకు ఎటువంటి భయం లేకుండా సన్నద్ధం కావాలని సూచించారు. అనంతరం కరస్పాండెంట్ సన్నిధి వెంకట కృష్ణ మాట్లాడుతూ సమాజంలోని సమస్యలను కనుగొని వాటిని పరిష్కార మార్గాలు చూపడానికి సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.

# ఈ టైమ్ లో రష్మికపై 70 కోట్లంటే..



టాలీవుడ్లో లేడీ ఓరియెంటెడ్ సినిమాలు కూడా మంచి కలెక్షన్స్ సాధించిన సందర్భాలు ఉన్నాయి. కానీ మార్కెట్ లో బిజినెస్ చేయడం అసలు టాస్క్. కథ బలంగా ఉంటేనే ఆ సినిమాలు నిలదొక్కుకుంటాయి, లేదంటే డిజాస్టర్ తప్పదు. అనుష్కతో అరుంధతి బిగ్గెస్ట్ లేడి ఓరియెంటెడ్ హిట్. కానీ అందులో గ్రాఫిక్స్ తో పాటు కథ బలం అనుష్క పెర్ఫామెన్స్ సినిమాను మరో లెవెల్ కు తీసుకు వెళ్ళాలి. ఇక %ఖఎ% క్రియేషన్స్ గతంలో అనుష్కతో భాగమతి వంటి బ్లాక్‌బస్టర్ సినిమాను నిర్మించింది. ఆ సమయంలో అనుష్క క్రేజ్, కంటెంట్ కలిసి పనిచేయడంతో బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధించగలిగింది. కానీ అదే అనుష్క తర్వాత చేసిన నిశ్శబ్దం వంటి సినిమాలు ఆడలేదు. ఇప్పుడు %ఖఎ% క్రియేషన్స్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో 70-100 కోట్ల భారీ బడ్జెట్‌తో ఓ లేడీ ఓరియెంటెడ్ సినిమాను ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇంకా దర్శకుడు ఎవరు తారాగణం ఏంటి అనే విషయాలు బయటకు రాలేదు. కానీ మేకర్స్ మాత్రం ఇప్పటికే ప్లాన్ తో రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల టాలీవుడ్‌లో హీరోయిన్లు ప్రధానంగా నడిపిన సినిమాలు ఓటీటీలో హిట్ అయినా, థియేటర్స్‌లో మాత్రం అంతగా వర్కౌట్ కాలేదు. సమంత కూడా శాకుంతలం లాంటి భారీ ఫెయిల్యూర్స్ తర్వాత మళ్లీ సైలెంట్ అయ్యింది. ఆమెకు ఉన్న స్టార్‌డమ్ కూడా లేడీ ఓరియెంటెడ్ సినిమాలను నిలబెట్టలేకపోయింది. అదే విధంగా సాయి పల్లవి మంచి నటనా ప్రతిభ ఉన్నప్పటికీ, ఆమె చేసిన గార్గి లాంటి సోలో హీరోయిన్ ప్రాజెక్ట్స్ పెద్దగా క్లిక్కవ్వలేదు. హీరోల సినిమాల్లో ఆమె హిట్ సాధించినా, తన లేడీ ఓరియెంటెడ్ సినిమాలు మాత్రం ఫ్లాప్ అయ్యాయి. కీర్తి సురేష్ విషయానికి వస్తే మహానటి వంటి సూపర్ హిట్ తర్వాత ఆమె చేసిన మిస్ ఇండియా, గుడ్ లక్ సఖి వంటి ప్రయోగాత్మక సినిమాలు దారుణంగా విఫలమయ్యాయి. ఆమెకు మంచి ఫాలోయింగ్ ఉన్నా, ఆమె ప్రధానంగా నడిపిన సినిమాలు ప్రేక్షకులను థియేటర్లకు రప్పించలేకపోయాయి. దీన్ని బట్టి చూస్తే, ఈమధ్య కాలంలో లేడి ఓరియెంటెడ్ కథలు బాక్సాఫీస్ వద్ద లాభాలు అందించినవి లేవు. ఇక ఈ రూట్లో సినిమాలకు పెద్ద బడ్జెట్ పెట్టడం వ్యాపారపరంగా ప్రమాదకరమైన నిర్ణయం అని చెప్పొచ్చు. రష్మిక ఇప్పుడు ఇండియన్ సినిమా మొత్తంలో క్రేజీ హీరోయిన్‌గా వెలుగొందుతోంది. అనిమల్, పుష్ప 2, ఛావా వంటి పాన్ ఇండియా హిట్స్ ఆమె ఖాతాలో ఉన్నా, ఈ సినిమాల్లో ఆమె పాత్రలు పరిమితంగానే ఉన్నాయి. అటువంటి పరిస్థితిలో ఆమెను నమ్మి 70-100 కోట్ల బడ్జెట్ పెట్టడం అత్యంత రిస్క్‌తో కూడుకున్నది. ఈ తరహా భారీ బడ్జెట్ ప్రాజెక్ట్ సక్సెస్ అవ్వాలంటే కేవలం హీరోయిన్ గ్లామర్, క్రేజ్ కాదు.. కంటెంట్ కూడా బలంగా ఉండాలి. లేడీ ఓరియెంటెడ్ సినిమాలు సక్సెస్ అవ్వాలంటే విభిన్నమైన కథనం, ఆసక్తికరమైన ట్రీట్మెంట్ తప్పనిసరి. కానీ ట్రెండ్ చూస్తే హీరోయిన్లపై ఆధారపడిన పెద్ద సినిమాలు థియేటర్లలో హిట్ అవ్వడం చాలా అరుదు. మరి %ఖఎ% క్రియేషన్స్ రష్మికతో చేస్తున్న కొత్త ప్రయోగం ఎలాంటి క్రేజ్ అందుకుంటుందో చూడాలి.


# ‘కింగ్‌స్టన్’ లాంటి సినిమాలు బాగా ఆడాలి: నితిన్

విభిన్న కంటెంట్‌తో ప్రేక్షకులను ఆకట్టుకునే టాలెంటెడ్ నటులలో జీవి ప్రకాష్ కుమార్ ఒకరు. సంగీత దర్శకుడిగా ఇప్పటికే మంచి గుర్తింపు అందుకున్న అతను రెగ్యులర్ గా హీరోగా కూడా సినిమాలు చేస్తున్నాడు. ఇక ఈసారి ‘కింగ్‌స్టన్’ అనే మరో ప్రయోగంతో రాబోతున్నాడు. ఇక చిత్ర బృందం, సినిమా విడుదలకు ముందు భారీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో టాలీవుడ్ యువ హీరో ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. అలాగే ప్రముఖ అతిథులు, చిత్రయూనిట్ సభ్యులు సినిమా విశేషాలను పంచుకున్నారు. నితిన్ మాట్లాడుతూ.. సినిమా ట్రైలర్ చూడగానే ఇదొక విజువల్ ట్రీట్ లా ఉండబోతున్నట్లు అనిపించింది. ట్రైలరే ఇలా ఉందంటే సినిమా ఇంకెలా ఉంటుందో ఊహించవచ్చు. ఇది ఇండియాలోనే ఫస్ట్ సముద్రపు అడ్వెంచర్ ఫాంటసీ ఫిల్మ్. ఇలాంటి సినిమాలు బాగా ఆడాలి. ఈ సినిమా అందరికి నచ్చుతుంది అనుకుంటున్నాను. ఈ సినిమాను మా క్లోజ్ ఫ్యామిలీ ఫ్రెండ్ మహేశ్వర రెడ్డి గారు రిలీజ్ చేస్తున్నారు. ఆయనకు మంచి సక్సెస్ రావాలి అని కోరుకుంటున్నాను.. అని అన్నారు. ఇక నితిన్, జీవీని చూస్తూ, “మీరు హీరోగా సంగీత దర్శకుడిగా ఇంత బిజీగా ఫాస్ట్ గా సినిమాలు చేస్తున్నారు, ఇది ఎలా సాధ్యమవుతోందని?” అని ప్రశ్నించగా, జీవీ ప్రకాష్ సరదాగా “రోజూ కష్టపడతా” అని సమాధానమిచ్చారు. ఇక తెలుగు రాష్ట్రాల్లో ‘కింగ్‌స్టన్’ను విడుదల చేస్తున్న గంగ ఎంటర్టైన్మెంట్స్ ప్రొడ్యూసర్ మహేశ్వర రెడ్డి, ఈ సినిమాను తెలుగులో గ్రాండ్ గా విడుదల చేస్తున్నట్లు తెలిపారు. “కథాంశం, ప్రస్తుత ట్రెండ్‌కి తగ్గ కాంబినేషన్ ఈ సినిమాను మన దగ్గర విడుదల చేయడానికి ప్రేరేపించాయి,” అని ఆయన తెలిపారు. మైత్రి డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి కూడా ఇదే అభిప్రాయాన్ని పంచుకుంటూ, ‘కింగ్‌స్టన్’ తెలుగు రాష్ట్రాల్లో హిట్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ అనుభూతిని అందించబోతుందని, ఇందులో జాంబీలు, ఆత్మల అంశాలు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌గా ఉంటాయని చిత్ర బృందం పేర్కొంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత వై రవి శంకర్ మాట్లాడుతూ, “జీవీ ప్రకాష్, దర్శకుడు కమల్ ప్రకాష్ కరోనా మహమ్మారి కాలం నుంచి ఈ ప్రాజెక్టును ప్లాన్ చేస్తూ వచ్చారు.

# వర్క్ ఫ్రమ్ బెంగళూరు ఎమ్మెల్యేగా మిగిలిపోయిన జగన్

- నోరుంది కదాని ఇష్టారీతిన మాట్లాడితే మేమూ అనగలం..
- జగన్ కోడి కత్తికి ఎక్కువ.. గొడ్డలికి తక్కువ
- వై నాట్ 175 అంటే 11 సీట్లు వచ్చేసరికి మతిస్థిమితం కోల్పోయారు
- వైసీపీ తాడు బొంగరం లేని పార్టీ
- ప్రతిపక్ష హోదా ప్రజలు ఇచ్చేది.. పవన్ కళ్యాణ్ ఇచ్చేది కాదు
- జర్మనీ విధానాన్నే పవన్ కళ్యాణ్ విడమర్చి చెప్పారు
- పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత జగన్ కి లేదు
- యువతను నిలువునా మోసం చేసి 44 లక్షల ఉద్యోగాలిచ్చామని కథలు చెబుతున్నాడు
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే ధైర్యం లేకుండాపోయింది
- కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు 100 శాతం నిలబెట్టుకుంటుంది
- అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ పశ్చిమ మార్చి 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జగన్మోహన్ రెడ్డి మతిస్థిమితం కోల్పోయి ప్రజాస్వామ్య విరుద్ధంగా చేసిన వ్యాఖ్యలను జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. వై నాట్ 175 కాస్త 11కి పడిపోయి ఆ అక్కసుతో మతిస్థిమితం కోల్పోయారన్నారు. ‘ఓటమిని జీర్ణించుకోలేని స్థితిలో నోరుంది కదా అని ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారు. మేమూ అనగలం... జగన్ కోడి కత్తికి ఎక్కువ, గొడ్డలికి తక్కువ అని. ప్రజా జీవితంలో ఉండి - ఒక్క రూపాయి కూడా సాటివారికి ఖర్చు చేయని జగన్ కు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత లేదు. అధికారంలో ఉండగా వర్క్ ఫ్రం హోం ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్న జగన్ ఇప్పుడు వర్క్ ఫ్రం బెంగళూరు శాసన సభ్యుడయ్యారు. ఓట్లేసి గెలిపించిన ప్రజల కోసమైనా శాసన సభకు వచ్చి మాట్లాడాలి కదా?’ అని నిలదీశారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు నూటికి నూరు శాతం అమలు చేస్తుందని.. మీలా బటన్లు నొక్కా మని మోసం చేయదని అన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద జనసేన పార్టీ శాసన సభ్యులతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... “జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేత హోదా కావాలి అని డిమాండ్ చేయడం ఎంత హాస్యాస్పదమో గౌరవ సభాపతి గారు ప్రజలందరికీ అర్థం అయ్యే విధంగా తెలియపర్చారు. అయితే జగన్ నోరుంది కదా అని కనీసం ఇంగితం లేకుండా మాట్లాడుతున్నారు. పవన్ కళ్యాణ్ పై జగన్ చేసిన వ్యాఖ్యలు అందర్నీ బాధించాయి. పవన్ కళ్యాణ్ ప్రజలు ఏం తీర్పు ఇచ్చారో అదే విషయాన్ని చెప్పారు. మీకు ప్రతిపక్ష హోదా రాదు. అది డిమాండ్ చేసే స్థాయిలో లేరు. మన స్థానం ఏంటో అంతిమంగా నిర్ణయించేది ప్రజలే. ప్రతిపక్ష హోదాను మీరు డిమాండ్ చేయలేరు. ఐదేళ్లు దాని గురించి మర్చిపోండి. శాసన సభకు వచ్చి చర్చల్లో పాల్గొని మీకు ఓట్లు వేసిన ప్రజల సమస్యల మీద మాట్లాడమని పవన్ కళ్యాణ్ సూచించారు. వైసీపీకి వచ్చిన 39 శాతం ఓట్ షేర్ వచ్చిందన్న ప్రస్తావన వచ్చినప్పుడు ఆ సంస్కృతి దేశంలో లేదు. జర్మనీ లాంటి దేశంలో అవకాశం ఉంటుంది కాబట్టి అది కోరుకుంటే జర్మనీకి వెళ్లి పోటీ చేయమని తెలియచెప్పారు. వైసీపీ ఒక తాడూ బొంగరం లేని పార్టీ. ఒక సభ ఏర్పాటు చేసి తనకు తానుగా ఆ పార్టీకి జీవిత కాల అధ్యక్షుడిగా ప్రకటించుకున్నాడు. కేంద్ర ఎన్నికల సంఘం దాన్ని ఖండించింది. చురకలు కూడా వేసింది. జగన్ కనీసం ఇంగిత జ్ఞానం లేని వ్యక్తి. రూల్స్ పాటించని వ్యక్తి. తన పార్టీకి అధ్యక్షుడు ఎవరో తేల్చుకోలేని పరిస్థితుల్లో జగన్ పవన్ కళ్యాణ్ పై చేస్తున్న వ్యాఖ్యలు విచిత్రంగా అనిపిస్తున్నాయి. పవన్ కళ్యాణ్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా ప్రభుత్వంలో ఒకలా ప్రవర్తించే వ్యక్తి కాదు. జగన్ రెడ్డి పాలనలో కౌలు రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతుంటే వారి కుటుంబాలను ఆదుకునేందుకు స్వయంగా రూ. 5 కోట్ల విరాళం ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతు భరోసా సభలు నిర్వహించి ఒక్కో కుటుంబానికి రూ. లక్ష చొప్పున సాయం అందించారు. చివరికి నీ సొంత నియోజకవర్గం పులివెందుల ప్రాంతానికి చెందిన 24మంది రైతులకు కూడా పవన్ కళ్యాణ్ అండగా నిలిచారు. కూటమి ప్రభుత్వం మీలా బటన్ నొక్కేశామని మోసం చేయడం లేదుయువత జీవితాలు నాశనం చేసిన జగన్ 44 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చానని చెబుతున్నాడు. వాలంటీర్లను వారి సమయం పొడిగించకుండా నిండా ముంచాడు. మార్చిలో జీవో గడువు ముగిస్తే దాన్ని పొడిగించలేదు. ఇప్పుడు వారి సంఖ్య కలిపి 44 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చానని చెబుతున్నాడు. అందుకే నిన్నటి రోజున యువత అద్భుతమైన తీర్పు ఇచ్చారు. 70 శాతం ఓటు షేర్ ఇచ్చే విధంగా కూటమి ప్రభుత్వానికి పట్టభద్రులు అండగా నిలబడ్డారు. జగన్ ఒక ఆర్థిక విధ్వంసం సృష్టించిన వ్యక్తి. స్వలాభం కోసం సొంత ఆస్తుల కోసం తండ్రి గారు ఉన్నప్పుడు కూడా అలాగే చేశాడు. సూపర్ సిక్స్ గురించి మాట్లాడే అర్హత మీకు ఉందా? సూపర్ సిక్స్ వాగ్దానానికి అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా మూడు ఉచిత సిలిండర్లు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడితే దుష్ప్రచారం చేశారు. పత్రికల్లో వార్తలు రాయించి ప్రజల్లో అలజడి సృష్టించే ప్రయత్నం చేశారు. 94 లక్షల 32 వేల మందికి ఈ రోజు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించాం. మీలా మోసం చేయలేదు. బటన్ నొక్కేశామని మోసం చేయలేదు. ధాన్యం బకాయిలు పెట్టి రైతుల్ని దగా చేసి పోయారువిలువలతో కూడిన రాజకీయాలు చేయాలి. చెప్పే మాటకు కట్టుబడి ఉండాలి. 11కు పడిపోయిన మీరు బురదజల్లే కార్యక్రమం మొదలు పెట్టారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను మోసం చేశారు. ప్రభుత్వం మీద నమ్మకంతో ధాన్యం అమ్మితే రూ. 1674 కోట్లు బకాయిలు పెట్టి వెళ్లిపోయారు. ఇది మోసం కాదా? అదే రైతులకు చంద్రబాబు , పవన్ కళ్యాణ్ భరోసా ఇచ్చి గత ప్రభుత్వం చేసిన బకాయిలు తీర్చాం. ధాన్యం కొనుగోళ్ల విషయంలో భారత దేశంలో ఎక్కడా జరగని విధంగా కార్యక్రమం చేసి రైతాంగాన్ని ఆదుకున్నాం. 33 లక్షల 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఖరీఫ్ లో కొనుగోలు చేశాం. నిన్న సాయంత్రం వరకు రూ. 7,770 కోట్ల విలువ చేసే %అ%ధాన్యం కొన్నాం. 94.6 శాతం రైతులకు 24 గంటల్లోనే వారి ఖాతాల్లో సొమ్ము జమ చేశాం. వైసీపీ ప్రభుత్వం ఎప్పుడైనా ఇలా పని చేసిందా? ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత విస్మరించి శాసన సభకు కూడా రాకుండా ఏం సందేశం ఇస్తున్నారు.



శాశ్వత ముఖ్యమంత్రిగా ఊహించుకుని రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడుప్రజా సమస్యలపై మాట్లాడాలి అంటే శాసన సభకు వచ్చి మాట్లాడాలి. ఆర్థిక ఇబ్బందుల్లో కూడా కార్యక్రమాలు ముందుకు తీసుకువెళ్తుంటే ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. ఒక సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్లోనే రూ.41 వేల కోట్ల రూపాయిలు అప్పులు చేశారు. ఆర్థిక వ్యవస్థని ఏ విధంగా ఇబ్బందిపెట్టారో ప్రజలంతా చూస్తున్నారు. సూపర్ సిక్స్ లో మేమిచ్చిన హామీలు నూటికి నూరు శాతం నిలబెట్టుకుంటాం. ప్రభుత్వం నుంచి అందించాల్సిన భరోసా విషయంలో పొరపాటు చేయం. ముఖ్యమంత్రి , ఉపముఖ్యమంత్రి చెప్పినట్టు అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా రైతులను కచ్చితంగా ఆదుకుంటాం. తల్లికి వందనం కార్యక్రమం కింద కుటుంబంలో ఎంత మంది బిడ్డలు ఉంటే అందరికీ రూ. 15 వేల చొప్పున ఇస్తాం. దానికి బడ్జెట్ కేటాయింపులు కూడా చేశాం. రోడ్లు వేయండి మహా ప్రభో అని ప్రజలు బతిమలాడితే మీ హయాంలో గుంతలు కూడా పూడ్చలేదు. శాశ్వతంగా ముఖ్యమంత్రి తనను తాను రుషికొండ ప్యాలెస్ కి మాత్రం రూ.500 కోట్లు ఖర్చు చేశారు. సముద్ర తీరాన అద్భుతమైన ప్యాలెస్ తయారు చేసుకున్న భ్రమలో చేసిన కార్యక్రమం పర్యాటక రంగానికి నష్టం కలిగించింది. పరిపాలన చేతకాక దద్దమ్మల్లా కూర్చుని రాష్ట్రానికి మీరు చేసిన నష్టం పూడ్చడానికి సమయం పడుతుంది. అర్థం కాని పరిస్థితుల్లో కూడా కష్టకాలంలో ప్రజలను ఆదుకునే విధంగా ముందుకు తీసుకువెళ్తున్నాం” అన్నారు.ఈ మీడియా సమావేశంలో పార్టీ శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, శ్రీమతి లోకం నాగ మాధవి, బొలిశెట్టి శ్రీనివాస్, బొమ్మిడి నాయకర్, అరవ శ్రీధర్, పత్సమట్ల ధర్మరాజు, వంశీకృష్ణ, సుందరపు విజయ్ కుమార్, నిమ్మక జయకృష్ణ పాల్గొన్నారు.

# అంగన్వాడీ చిన్నారులకు గుడ్ సీడ్ వితరణ




**అమలాపురం,మార్చి 5 (వార్తాప్రభ) :** ఉప్పలగుప్తం,భీమనపల్లి పంచాయితీ సింగరాయపాలెం అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ అధ్యక్షతన అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు పాదరక్షలు సాక్సులను గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకుడు కుంచే రమణారావు అందజేశారు.అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల విద్య ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని రమణారావు కోరారు.ఈ సందర్భంగా రమణారావు అందిస్తున్న సేవా కార్యక్రమాలను పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్ వైజర్ మట్టపర్తి రమాదేవి,పాఠశాల హెచ్ఎం,గాలిదేవర కృష్ణారావు, అంగన్వాడి టీచర్లు డి. సుశీల,డి.నాగ కుమారి,కె. విజయలక్ష్మి,ఎస్. మీరాబాయి,కెవి సత్యవతి,ఎన్ వి ఎల్ నరసాయమ్మ, టి.తులసిలక్ష్మి,పి. సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ సైకోకి ఎక్కువ.. మానవత్వానికి తక్కువ

**కాకినాడ, మార్చి 5 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పై వైఎస్సార్ సీపీ అధినేత, ఎమ్మెల్యే జగన్ మోహనరెడ్డి ఓ మీడియా సమావేశంలో పవన్ కార్పొరేటర్ కు ఎక్కువ ఎమ్మెల్యేకు తక్కువ అంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన ఆవిర్భావ సభ పాయకరావుపేట అసెంబ్లీ సమన్వయకర్త డా.మల్లాడి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గడచిన ఎన్నికల్లో గేమ్ చేంజర్ అని,రాష్ట్రం బాగు కోసం ఆయన త్యాగం చేసిన తీరుకు.. ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా మానసిక స్థితి మారలేని జగన్ తీరుకు అసలు పొంతన ఉందా అంటూ ప్రశ్నించారు.మూడు భిన్నమైన జిల్లాల నుండి పోటీ చేసిన చరిత్ర పవన్ కు ఉందని.. కడప జిల్లాలో తప్ప రాష్ట్రంలో ఎక్కడా పోటీ చేయలేని పరిస్థితి జగన్ దన్నారు. పలు రాష్ట్రాల ఎన్నికల ప్రచారానికి రావాలని పార్టీలు పవన్ కళ్యాణ్ ను ఆహ్వానిస్తున్నాయని.. దాన్ని బట్టి జగన్ తన స్థాయి ఏంటో తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు.

# స్రవంతి ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు





**గన్నవరం,మార్చి 5 (వార్తాప్రభ) :** సర్.సి వి రామన్ ఎఫెక్ట్ ను కనిపెట్టిన రోజున కేంద్ర ప్రభుత్వం జాతీయ సైన్స్ దినోత్సవం గా ప్రకటించింది. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక స్రవంతి ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి కృష్ణాజిల్లా సైన్స్ ప్రాజెక్ట్ కార్యదర్శి మాణిక్యాలరావు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ సర్ సి వి రామన్ లాగా మీరు కూడా ఇప్పుడు ఏ విధంగా అయితే సైన్స్ ప్రాజెక్టులు చేశారో అదేవిధంగా ప్రపంచానికి ఉపయోగపడే విధముగా మరిన్ని సైన్స్ ప్రాజెక్టులు తయారుచేసి వారిలాగా నోబెల్ ప్రైజ్ సాధించాలని విద్యార్థులను పొత్సహించారు. అనంతరం స్రవంతి హై స్కూల్ ప్రిన్సిపాల్ కొమ్మినేని రామకృష్ణ మాణిక్యాలరావు కి సన్మానం చేశారు.విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ఇతర విద్యార్థులు,టీచర్స్, తల్లిదండ్రులు వీక్షించారు.సైన్స్ ప్రాజెక్టులను తయారు చేసిన విద్యార్థులందరికీ, సైన్సు ఉపాధ్యాయులందరికీ ప్రిన్సిపాల్ కె.రామకృష్ణ అభినందనలు తెలియజేశారు.

# అంగన్వాడీ 6,12, కేంద్రాలల్లో ఈసిసి డే కార్యక్రమం



**పెనుగంచిప్రోలు,మార్చి 5 (వార్తాప్రభ) :** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ చిల్లకల్లు సిడిపిఓ లక్ష్మీ భార్గవి ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో బుధవారం పెనుగంచిప్రోలు లోని అంగన్వాడి సెంటర్ 6,12 నందు ఐదో తారీఖున ఈసీసీ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లులని ఆహ్వానించడం జరిగింది. 0 టూ 6 సంవత్సరాల వరకు పిల్లలు ఎత్తులు బరువులు చూడడం.... వాళ్ళు ఎలా ఉన్నారు... నార్మల్ లో ఉన్నారా... సివిఆర్ లో ఉన్నారా .. అని బరువులు తోచి తల్లులకు వివరించారు. అలానే అంగన్వాడి స్కూల్లో జరిగే కార్యక్రమాల గురించి తల్లులకు వివరించారు. దీనిలోనే భాగంగా మొదటి బుధవారం సీబీ ఈవెంట్ సామాజిక వేడుక కార్యక్రమం కూడా నిర్వహించారు.మూడు నాలుగు నెలల గర్భిణీ స్త్రీలను ఆహ్వానించి వాళ్ళకి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పౌష్టికాహారం ఎలా తీసుకోవాలని అవగాహన కల్పించటం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఎం సువర్చల, రాజ్యలక్ష్మి, హెల్పర్స్ కుమారి, లక్ష్మి మరియు తల్లులు గర్భిణీ స్త్రీలు బాలింతలు ప్రీ స్కూలు పిల్లలు పాల్గొన్నారు.

# పటిష్ట సమన్వయంతో మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేద్దాం..

- మహిళా భద్రత, సాధికారతను ప్రతిబింబించేలా స్టాళ్ల ఏర్పాటు
- డీఆర్డీఏ, మెప్మా తదితర విభాగాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు
- గౌరవ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో వేడుకల నిర్వహణ
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,మార్చి 5 (వార్తాప్రభ) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా భద్రత, సాధికారతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాయని.. వివిధ పథకాలు, కార్యక్రమాల ఫలాలను స్త్రీ శక్తికి చేరువచేసి, వారిని సమగ్రాభివృద్ధి దిశగా నడిపించేలా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేద్దామని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో వేడుకల నిర్వహణకు సంబంధించి దిశానిర్దేశం చేసేందుకు రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వేడుకల నిర్వహణకు సూచనలు చేశారు. ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా వివిధ శాఖల సమష్టి భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. వీసీ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్డీఏ, మెప్మా, వైద్య ఆరోగ్యం, స్త్రీ, శిశు సంక్షేమం, పరిశ్రమలు తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, శాఖల వారీగా కార్యాచరణను వివరించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయం మొదలు, రాష్ట్ర స్థాయి వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని.. ఎన్టీఆర్ జిల్లాస్థాయి కార్యక్రమం నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. గౌరవ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేయాలన్నారు. వివిధ శాఖల పరిధిలో మహిళాభివృద్ధికి అమలవుతున్న పథకాలు, కార్యక్రమాలపై మహిళలను జాగృతం చేసి.. వాటిని సద్వినియోగం చేసుకునేలా ముందుకు నడిపించేందుకు స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. డీఆర్డీఏ, మెప్మా తదితర విభాగాలు ఇందుకు ప్రణాళికాయుతంగా వ్యవహరించాలన్నారు. బ్యాంకు లింకేజీ మద్దతు, ప్రకృతి సేద్యం ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్, మిల్లెట్స్ విలువ జోడింపు, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు చేయూతనిచ్చే పథకాలు, కార్యక్రమాలు, పోషణ భద్రత, పీఎం విశ్వకర్మ, పీఎంఈజీపీ వంటి పథకాలు, లఖ్పతిదీదీ, డ్రోన్ దీదీ తదితరాలకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. మహిళల భద్రతకు ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటివాటిపైనా దృష్టిసారించాలని.. ప్రత్యేక అవగాహన ర్యాలీల నిర్వహణకూ ఏర్పాటు చేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. న్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, పీవో-యూసీడీ వెంకటరత్నం, డీఎంహెచ్వో డా. ఎం.సుహాసిని, డా. ఎన్టీఆర్ వైద్యసేవ సమన్వయకర్త డా. జె.సుమన్, ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి, జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, ఏసీపీ కె.లతాకుమారి, ఎల్డీఎం కె.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ వర్క్‌లను నీటి సంఘాలకే అప్పగించాలి : ఎమ్మెల్యే రాము

- రైతులకు మేలు జరిగేలా తీసుకోవలసిన చర్యలను.. అసెంబ్లీ సమావేశాల క్వశ్చన్ అవర్లో సభ దృష్టికి తీసుకొచ్చిన ఎమ్మెల్యే రాము







**గుడివాడ,మార్చి 5 (వార్తాప్రభ) :** రైతులకు మేలు జరిగేలా ఇరిగేషన్ కాలువల్లో సక్రమంగా నీరు ప్రవహించే పనులను స్థానికంగా ఉండే రైతు సంఘాలకు అప్పగించాలని అసెంబ్లీ సమావేశాల క్వశ్చన్ అవర్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము పలు సూచనలు చేశారు. కాలువల్లో పనులు చేయడానికి కాంట్రాక్టులు దక్కించుకున్న వారు సమస్యలను గాలికి వదిలేసి.. డబ్బులను జేబులో వేసుకోవడమే పరమావధిగా పనిచేస్తున్నారన్నారు. కాంట్రాక్టర్లు చేసే నిర్లక్ష్యానికి కాలవల్లో సమస్యలు పరిష్కారం కాక రైతులు నష్టపోవాల్సి వస్తుందని సభ ముఖంగా ఎమ్మెల్యే రాము ఆవేదన వ్యక్తం చేశారు. కాలవల ప్రాధాన్యత తెలిసిన నీటి సంఘాలకు.. సమస్యలను చిన్నచిన్న వర్కులుగా విభజించి కాంట్రాక్టులు అప్పగించాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ఎమ్మెల్యే రాము ప్రశ్నలకు స్పందిస్తూ ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ గత టిడిపిలో హయంలో జరిగిన మాదిరిగానే పెరిగిన వ్యయాన్ని దృష్టిలో ఉంచుకొని 10 లక్షల వరకు వర్కులను నామినేటెడ్ పద్ధతిలో స్థానిక నీటి సంఘాలకి అప్పగించేలా నిర్ణయాలు తీసుకోవాలని అధికారులకు చెప్పడం జరిగిందని మంత్రి రామానాయుడు వివరణ ఇచ్చారు. నీటి సంఘాల భాగస్వామ్యంతోనే రైతులకు సేవ చేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు ఆలోచిస్తున్నారని సభలో మంత్రి రామానాయుడు అన్నారు. ఎమ్మెల్యే రాము చాలా చక్కటి సూచనలు చేశారనీ ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు అన్నారు. అదేవిధంగా ఆక్వాకల్చర్ లో వినియోగించిన నీటిని పంట కాలువల్లోకి వదలకుండా.. డ్రైన్లలో మాత్రమే వదిలేలా చర్యలు తీసుకోవాలని మంత్రి రామానాయుడుకు సూచించారు. ఈ ప్రక్రియను సక్రమంగా ఇంప్లిమెంట్ చేస్తే ఆక్వా అభివృద్ధితోపాటు, వ్యవసాయ రైతాంగానికి కూడా ఇబ్బందులు లేకుండా సంతోషంగా ఉంటారని ఉప సభాపతి రఘురామకృష్ణంరాజు.. మంత్రి రామానాయుడుకు తెలిపారు. ఈ సందర్భంగా సభకు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలియచేశారు.

# రేపటి బి. సి. వర్గాల ఉజ్వల భవిష్యత్తుకు ముందుండి నడిపించండి

- జాతీయ బి. సి.నేత సూరజ్ మండల్ యాదవ్ కు బి. సి.నాయకుల వినతి



**హైదరాబాద్,మార్చి 5 (వార్తాప్రభ) :** యాదవ రాజ్యాధికార సాధన సమితి ఆధ్వర్యంలో రేపటి భవిష్యత్తు కార్యక్రమాలకు ముందుండి నడిపించాలని, మీయొక్క సలహాలు, మాకు అందించాలని యాదవ రాజ్యాధికార సాధన సమితి ఆధ్వర్యంలో బీసీ జాతీయ ప్రముఖులు సూరజ్ మండల్ యాదవ్ కి వినతి పత్రము ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి వట్టే జానయ్య యాదవ్ , యాదవ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర గౌరవ సలహాదారులు బేరి రామచంద్ర యాదవ్, యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్, దాసరి నగేష్ యాదవ్, కేశ బోయిన మల్లయ్య యాదవ్, సాయన్న ముదిరాజ్ పాల్గొనడం జరిగింది.

# మాజీ మంత్రి పెద్దిరెడ్డి ని కలుసుకున్న బీసీ నేత బత్తుల



**పెనుగంచిప్రోలు, మార్చి 5 (వార్తాప్రభ) :** రాష్ట్ర గనులు మరియు భూగర్భ గనుల శాఖ మాజీ మంత్రి, వైసిపి నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని హైదరాబాద్ లోని వారి స్వగృహంలో మర్యాదపూ ర్వకంగా పెనుగంచిప్రోలు కు చెందిన ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్, వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు కలిశారు.

# వార్డు సచివాలయాలను సందర్శించిన చైర్ పర్సన్



**నందిగామ,మార్చి 5 (వార్తాప్రభ) :** రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు త్రాగునీరు సమస్య తలెత్తకుండా చూడాలని మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి సచివాలయ అధికారులను ఆదేశించారు.బుధవారం చైర్ పర్సన్ కృష్ణకుమారి ప్రభుత్వ విప్,స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం పట్టణ పరిధిలోని ఒకటి,రెండు మూడు వార్డు సచివాలయాలను సందర్శించారు.ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని ప్రజలు తాగునీరు, శానిటేషన్ ,డ్రైన్లు, విద్యుత్ దీపాల నిర్వహణపై ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలని ఆమె సచివాలయ ఉద్యోగులకు ఆదేశాలిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ, అధ్యక్ష కార్యదర్శులు ఏచూరు రామకృష్ణ,కాసర్ల లక్ష్మీనారాయణ,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఇమామ్ జానీ,వార్డు కౌన్సిలర్లు,ఇన్చార్జిలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులు చదువుకున్న కళాశాల ల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి




**గుంటూరు, మార్చి 5 (వార్తాప్రభ) :** తాము జీవితాలలో గొప్ప స్థితిలో ఉండటానికి ప్రధాన కారణమైన విద్యాసంస్థల అభివృద్ధి లో పూర్వ విద్యార్థులు భాగస్వామ్యం చాలా కీలకమని టి జె పి యస్ కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండట్ కె. వి. బ్రహ్మం తెలియచేశారు. 1975 -78 వ సంవత్సరంలో టి జె పి యస్ కళాశాల లో డిగ్రీ చదువుకున్న శనగ ప్రకాష్ రెడ్డి (లాయర్ మరియు టాక్స్ ప్రాక్టీస్నర్ ) కళాశాల ప్రాంగణంలో మరియు క్రీడా మైదానంలో కూర్చోడానికి సిమెంట్ బెంచ్ లు వితరణ చేశారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ య స్ అనితాదేవి పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థుల అధ్యక్షులు పోలిశెట్టి జ్ఞాన్ దేవ్, సెక్రటరీ చక్క అధిపతి రావు, వైస్ ప్రెసిడెంట్ మద్ది రాధా కృష్ణ,కళాశాల వ్యాయామ అధ్యాపకులు ఆర్ శివాజీ , వైస్ ప్రిన్సిపాల్ భాను మురళి మరియు శనగ ప్రమీల కుమారి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో రోగులకు అల్పాహారం పంపిణీ



**నందిగామ,మార్చి 5 (వార్తాప్రభ) :** స్థానిక దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్ లో అన్ని విభాగాల్లోని రోగులకు 40 రోజులు పాటు అల్పాహారం పంపిణీ చేయనున్నట్లు తాళ్లూరు చారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యం తాళ్లూరి అరుణ తెలిపారు. బుధవారం తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ వారు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు మొదటి రోజున గోధుమ రవ్వ ఉప్మా,రాగి జావా,కోడిగుడ్డు మరియు వాటర్ ప్యాకెట్ను ట్రస్ట్ సభ్యులు హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ 40 రోజులు పాటు ప్రతిరోజు 50 మంది రోగులకు పైగా అల్పాహారం అందించేటందుకు ఉపక్రమించిన తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ వారిని సేవలు అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్నెంట్ సత్యనారాయణ డాక్టర్లు హాస్పిటల్ సిబ్బంది తాళ్లూరు పెట్రోల్ బంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సోదరుల పవిత్ర శ్రమ దినాలు (లెంట్ డెస్) ప్రారంభం..



**గుడివాడ,మార్చి 5 (వార్తాప్రభ) :** క్రైస్తవ సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో 40 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఉపవాస దీక్షల శ్రమ దినాలు బుధవారం ప్రారంభమయ్యాయి. స్థానిక ఏలూరు రోడ్డులోని మౌంట్ కార్మెల్ మాత (ఆర్.సి.యం) చర్చ్ లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పెద్ద ఎత్తున క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వాసులకు ఆర్సిఎం ఫాదర్లు విభూది రాస్తూ శ్రమ దినాల దీక్షలను ప్రారంభించారు. నేటి నుంచి 40 రోజులపాటు ప్రపంచంలోని క్రైస్తవ విశ్వాసులందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో లెంట్ డేస్ నిర్వహిస్తారని ఆర్.సి.యం ఫాదర్లు తెలియజేశారు. శ్రమ దినాల కాలంలో విశ్వాసులు ఉపవాస దీక్షలు చేస్తూ, ప్రార్థనల్లో పాల్గొంటూ, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారనీ ఫాదర్ గుజ్జుల మైఖేల్ తెలిపారు. శ్రమ దినాల ప్రార్థనల్లో అసిస్టెంట్ ఫాదర్ శ్రీకాంత్, ఆర్.సి.యం సిస్టర్లు మరియు పెద్ద ఎత్తున క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

# "వీ.కే.ఆర్ ఫెస్ట్ 2025"కి రెండో రోజు విశేష స్పందన



**గుడివాడ,మార్చి 5 (వార్తాప్రభ) :** స్థానిక వీ.కే.ఆర్ అండ్ వీ.యన్.బి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం రోజున ప్రాజెక్ట్ ఎక్స్పో, టెక్నికల్ క్విజ్, బ్రేక్ ది క్వైరీ, క్రాక్ ది కోడ్, మ్యాసివ్ స్టేట్మెంట్ ఆఫ్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, కిక్ ఆఫ్, ఫోటోగ్రఫి, యూ.ఐ ఫోర్జ్ వంటి పలు కార్యక్రామాలు నిర్వహించారనీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్.హెచ్.వి.ప్రసాద రావు తెలియజేశారు. ఈవెంట్స్ లో పాల్గొనుటకు వివిధ ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు అకడమిక్ ఈవెంట్స్ తో పాటు ఆట పాటలు, వినోదం, సాహస కృత్యాలలో పాల్గొనారు. స్టాల్స్నన్ని విద్యార్థినీ విద్యార్థులతో నిండిపోయాయి. ఫెస్ట్ లో ఇంజినీరింగ్, ఎమ్.టెక్, ఎం.బి.ఏ, పాలిటెక్నిక్ విద్యార్థులు షుమారు 1700 మంది పాల్గొన్నారు. ఫెస్ట్ లో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలను, విజేతలకు జ్ఞాపికలను, నగదు పురస్కారాలను కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య, డైరెక్టర్ బి.కళ్యాణ్ కుమార్, ప్రిన్సిపాల్ డా. ఎస్.హెచ్.వి.ప్రసాదరావు లు అందజేశారు. ముగింపు వేడుకల్లో ఫెస్ట్ కన్వీనర్ కొల్లిపర దుర్గాప్రసాద్ వందన సమర్పణ చేశారు.

# ప్రజారంజక పాలన ఓర్వలేక విషం కక్కుతున్న జ'గన్'..

- గుడివాడ మీడియా సమావేశంలో కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మజ్జాడ నాగరాజు..




**గుడివాడ,మార్చి 5 (వార్తాప్రభ) :** ప్రజారంజక పాలన ఓర్వలేక జగన్ విషం కక్కుతున్నారని, పథకాలు అమలు చేస్తుంటే తట్టుకోలేక కాకి లెక్కలు చెబుతున్నారని కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మజ్జాడ నాగరాజు విమర్శించారు. బుధవారం సాయంత్రం నాగరాజు మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల కోసమో కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేయలేదని, సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రం ఆర్థికంగా, పారిశ్రామికంగా, ఉద్యోగ రంగంగాల తో పాటు సర్వతోముఖ అభివృద్ధి సాధించాలని ఉద్దేశంతో ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని ఈ విషయాన్ని వైసిపి పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తెలుసుకోకపోవడం చాలా దురదృష్టమన్నారు. ఇప్పటికే 300కు పైగా హామీలను ప్రభుత్వం నెరవేర్చింది.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామనే నమ్మకం ప్రజల్లో ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యంగా పోలవరం, అమరావతి తదితర నిర్మాణాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. మరోప్రక్క ఇచ్చిన హామీల అమలులో 1వ తారీఖునే పెన్షన్లు పంపిణీ, దీపం పథకం క్రింద ఉచిత గ్యాస్ పథకం హామీలను అమలు చేస్తూ సంక్షేమంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకెళుతున్నారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం రాగానే ఒకేసారి అమలు చేస్తామని ఏరోజు చెప్పలేదని నాగరాజు స్పష్టం చేశారు. వైసిపి హయాంలో ఆంధ్రరాష్ట్ర ప్రజలు పడిని ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వానికి పెద్ద పీట వేసారనీ అన్నారు. ఈరోజు మీరు చెబితే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఇది వైకాపా నేతలు తెలుసుకోవాలనీ హితవు పలికారు. ముఖ్యంగా రాబోయే తరాలకు మంచి భవిష్యత్తు కావాలంటే కూటమి ప్రభుత్వం వల్లే సాధ్యమవుతుందని ప్రజలు విశ్వసించారనీ ఇందుకు నిదర్శనం నిన్న జరిగిన ఎమ్మెల్సీ ఫలితాలు నిదర్శనమన్నారు. రానున్న రోజుల్లో ప్రాధాన్యత ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తారని నాగరాజులు తెలియజేశారు.

# సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి : పిఠాపురం మున్సిపల్ కమిషనర్ కనకారావు

**పిఠాపురం, మార్చి 5 (వార్తాప్రభ) :** పిఠాపురం పురపాలక సంఘం, ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువుల వాడకంపై షాపులలో బుధవారం తనిఖీలు నిర్వహించి, సుమారు 100 కేజీల సింగల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ చేసి, రూ.5వేలు వరకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎన్ .కనకారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం ప్లాస్టిక్ మేనేజ్మెంట్ 2016 రూల్స్ ప్రకారం, సింగల్ యూస్ ప్లాస్టిక్ అమ్మడం, వాడకం పూర్తిగా నిషేధించమైనదని, పట్టణ వ్యాపారస్తులు, ప్రజలు సింగిల్ యూస్ ప్లాస్టిక్ అమ్మకాలను, వినియోగం తగ్గించి, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ఆయన్ కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ శానిటరీ ఇన్స్పెక్టర్ పి.ప్రభాకర అప్పారావు సానిటరీ సెక్రటరీలు, మేస్త్రీలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయం, కొంగంచెర్ల
### టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.3/2025 తేది. 06.03.2025.

కృష్ణాజిల్లా, పెడన మండలం, కొంగంచెర్ల గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2025 నుండి 31.03.2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్దతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనివేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.17.03.2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గాని,వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | పారిశుధ్య నిర్వహణ కోసం ఒక వ్యక్తి సేవలు అవసరం | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |
| 2) | ట్యాంకు ఆపరేటర్ నిర్వహణ కోసం ఒక వ్యక్తి సేవలు అవసరం | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |
| 3) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- లోయ ఊహ
సర్పంచ్
కొంగంచెర్ల గ్రామ పంచాయితీ

సం/- జంగం శాంతకుమారి
కార్యదర్శి
కొంగంచెర్ల గ్రామ పంచాయితీ

## గ్రామ పంచాయితీ కార్యాలయం, రామరాజుపాలెం
### టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.3/2025 తేది. 06.03.2025.

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, రామరాజుపాలెం గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2025 నుండి 31.03.2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్దతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.17.03.2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గాని,వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |
| 2) | స్వీపర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- పరసా రాజులు
సర్పంచ్
రామరాజుపాలెం గ్రామ పంచాయితీ

సం/- చెన్ను కీర్తి
కార్యదర్శి
రామరాజుపాలెం గ్రామ పంచాయితీ

## గ్రామ పంచాయితీ కార్యాలయం, గురివిందగుంట
### టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.3/2025 తేది. 06.03.2025.

కృష్ణాజిల్లా, పెడన మండలం, గురివిందగుంట గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2025 నుండి 31.03.2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్దతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.17.03.2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గాని,వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | పారిశుధ్య నిర్వహణ కోసం ఒక వ్యక్తి సేవలు అవసరం | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- పుప్పాల స్వరూపా రాణి
సర్పంచ్
గురివిందగుంట గ్రామ పంచాయితీ

సం/- బచ్చలకూరి రాజేంద్రబాబు
కార్యదర్శి
గురివిందగుంట గ్రామ పంచాయితీ

## అడవి ఆవుల భారీ నుంచి రైతాంగాన్ని కాపాడండి

**-ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**నందిగామ,మార్చి 5 (వార్తాప్రభ) :** అడవి ఆవుల బారి నుంచి తమ ప్రాంత రైతాంగాన్ని మరియు రైతాంగ పంటలను ఆదుకోవాలని ప్రభుత్వ విప్,శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య శాసనసభ సమావేశాలలో కోరారు.బుధవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సమావేశాలలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని చందర్లపాడు మండలం నదీ పరివాహక ప్రాంతమని తెలిపారు.సదరు ప్రాంతంలోని లంక పొలాలలో ఎక్కువగా అడవి ఆవులు సంచరిస్తున్నాయని,అవి పగటివేలలో విశ్రాంతి తీసుకుంటూ రాత్రి వేళలో చిన్న సన్న కారు రైతులు సేద్యం చేస్తున్న పంట పొలాలపై గుంపులు గుంపులుగా పడి పంటలను నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు.ఈ అడవి ఆవులు సాధారణ ఆవులు కన్నా చాలా భారీగా ఉంటాయన్నారు. రాత్రివేళలో వీటిని కట్టడి చేయుటకు రైతులు ప్రయత్నించినప్పటికీ వాటిని కట్టడి చేసే పరిస్థితి లేదని ఆమె తెలిపారు. అడవి ఆవుల గుంపుల నుంచి రైతాంగం పంట పొలాలను రక్షించుకునేటందుకు పొలం చుట్టూ ఫెన్సింగ్ చేసుకునే పరిస్థితి ఉందని అది కూడా ఆర్థిక స్తోమతతో కూడిన పని అయినా ఫెన్సింగ్ వేసిన కూడా అడవి ఆవులు వాటిని ధ్వంసం చేస్తున్నాయని ఆమె శాసనసభలో పేర్కొన్నారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యను శాసనసభ ద్వారా మంత్రి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే చర్యలు తీసుకోవాలని తంగిరాల సౌమ్య సమావేశంలో కోరారు.

## వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం




**పెడన,మార్చి 5 (వార్తాప్రభ) :** శ్రీ వాసవి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి నందమూరు నందు గురువారం కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు.కళాశాల కరస్పాండెంట్ బాబా ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి రెడ్ క్రాస్ సెక్రటరీ శంకర్ నాథ్ శిబిరాన్ని ప్రారంభించారు.రక్తదానం వలన కలిగే ప్రయోజనాలు రక్తదాన ఆవశ్యకత గురించి తెలియపరిచారు. పలువురు కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక సిబ్బంది డైరెక్టర్ బాబాతో సహా పలువురు స్వచ్ఛంద రక్తదానం చేశారు. రక్త దాతలను రెడ్ క్రాస్ సెక్రటరీ శంకర్ నాథ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొత్తగుండు రమేష్ అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ పట్టాభి రెడ్ క్రాస్ బెడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ హనుమంతయ్య సిబ్బంది ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అనిల్ కుమార్ నాంచారయ్య మొదలగు కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రతిభా పురస్కారం

- ఉమెన్ ఆఫ్ ఎక్సలెన్స్-2025' జాతీయ అవార్డు అందుకోనున్న డాక్టర్ అర్చన మాధురి



**విజయవాడ,మార్చి 5 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరానికి చెందిన ప్రముఖ చర్మ వ్యాధుల నిపుణురాలు డాక్టర్ గొరిపర్తి అర్చన మాధురి నారీరత్న 'ఉమెన్ ఆఫ్ ఎక్సలెన్స్-2025' జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని ఈనెల తొమ్మిదోతేదీన విజయ వాడ గాంధీనగర్‌లో జరిగే మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె ఈ అవార్డు అందుకోనున్నారు.శ్రీశ్రీ కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా రు.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో నిపుణులైన మహిళలను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు.డాక్టర్ అర్చన మాధురి గత కొన్నేళ్లుగా వైద్య రంగంలో పనిచేస్తూ చాలామంది రోగులకు నాణ్యమైన వైద్యసేవలను అందజేస్తున్నారు.ఆమె అందిస్తున్న ఉత్తమ సేవలకు ప్రతిభా పురస్కారం లభించింది. ఆమె భర్త గొరిపర్తి శశిధర్ కిడ్నీ వ్యాధి నిపుణులు. వీరిద్దరూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలను సైతం కొనసాగిస్తున్నారు. ఏటేటా వివిధ ఆరోగ్య దినోత్సవాల సమయంలో ఉచితంగా వైద్య శిబిరాలను ఏర్పాటుచేస్తున్నారు. ప్రత్యేకంగా పేద ప్రజలు నివశించే ప్రాంతాల్లో ఇవి ఏర్పాటు చేస్తుండటంతో ఆయా తరగతుల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. చర్మవ్యాధులతో బాధపడే రోగులకు ఎంతో ఓపిగ్గా వైద్య సేవలు అందిస్తూ డాక్టర్ అర్చన మాధురి మిగతా వైద్యులకు సైతం ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు.జాతీయ పురస్కారానికి ఎంపికైన డాక్టర్ అర్చన మాధురికి శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ అభినందనలు తెలిపారు.

## తపస్సు కాల దినములు ప్రారంభం...

- రోమన్ క్యాథలిక్ సంఘాల్లో ప్రత్యేక పూజలు



**పెడన,మార్చి 5 (వార్తాప్రభ) :** రోమన్ క్యాథలిక్ సంఘాలకు ఎంతో పవిత్రమైన తపస్సు కాల దినములు బుధవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పెడన సహా వివిధ ప్రాంతాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక దివ్యబలి పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే గురువులు దేవాలయాల్లో భక్తులను స్వాగతించి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. తపస్సు కాల ప్రారంభం సందర్భంగా దివ్యబలి పూజ అనంతరం దీక్ష చేపట్టే భక్తులకు దీక్షలను అందించారు. భక్తులు తమ పాప క్షమాపణ కోసం ప్రార్థనలు చేశారు. తపస్సు కాలం మొత్తం 40 రోజులపాటు కొనసాగుతుంది. ఈ కాలంలో భక్తులు ఉపవాసాలు ప్రత్యేక ప్రార్థనలు త్యాగాలు చేసి ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దుకుంటారు.

## రాజకీయాల్లో నైతిక విలువలు చాలా ముఖ్యం

- జగన్ మోహన్ రెడ్డి లో అవి లోపించాయి
- మాజీ సీఎం పై విరుచుకుపడ్డ బూరగడ్డ



**పెడన,మార్చి 5 (వార్తాప్రభ) :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కుమారుడు అయిన తాజా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 5 సంవత్సరాల ముఖ్యమంత్రి చేసిన వ్యక్తి ఈరోజు పత్రిక సమావేశంలో పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడిన భాష ఆయన స్థాయికి తగినది కాదని బూరగడ్డ హితవు పలికారు. పవన్ కళ్యాణ్ గురించి రాజకీయంగా మాట్లాడిన భాష తెలుగు ప్రజల్ని అవమానించినట్లే భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో భారత రాజ్యాంగం కల్పించినవటి అవకాశం ఎటువంటి వ్యక్తి అయినా ఎన్నికల్లో పోటీ చేసి గెలవడానికి ఆవిష్కారం ఉంది పవన్ కళ్యాణ్ తెలుగు సినీ రంగములో తనకంటూ ఒక ప్రత్యేకతను సంపాదించుకున్నారు అయినా ప్రజాసేవ చెయ్యాలని వంటి సదుద్దేశంతో 2014లో పార్టీ పెట్టి అప్పుడే ఎమ్మెల్యే అయ్యే అవకాశం వచ్చినా ఎంపీ అయ్యే అవకాశం వచ్చినా వదులుకొని 10 సంవత్సరాలు పార్టీని నడిపి కూటమి ప్రభుత్వంలో భాగస్వాముల య్యారని వ్యాస్ అన్నారు. తన యొక్క చతురతతో కూటమిని ఏర్పాటు కేంద్రంలో రాష్ట్రంలో కూడా కూటమి అధికారంలో వచ్చేటట్టు చేశారుఅటువంటి భాష మానుకోవడం మంచిదిఇప్పటికే ఇటువంటి భాష మాట్లాడి చాలా అధికారాలు కోల్పోయారన్నారు.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పట్టాలెక్కించే బడ్జెట్ : జనసేన బాడిశ మురళీకృష్ణ



**పెనుగంచిప్రోలు, మార్చి 5 (వార్తాప్రభ) :** కూటమి హామీలు అమలుకు మార్గ నిర్దేశం చేసేలా బడ్జెట్ ఉంది అని జనసేన పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ సమన్వయ కర్త బాడిశ మురళీకృష్ణ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సంక్షేమం సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉంది అందుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తంగా చేసిందని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ లోటు ద్రవ్యలోటు తగ్గించే చర్యలు చేపట్టిందని ఈ బడ్జెట్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా అభివృద్ధికి బాటలు వేసేలా ఉందని పెనుగంచిప్రోలు" వార్త ప్రభ " ప్రతినిధి కి తెలిపారు. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు అన్న మహాత్ముడి వాక్కు అనుసారం గ్రామీణ అభివృద్ధికి 18,890 కోట్లు భారీ కేటాయింపులు ద్వారా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జోరందుకుంటాయి గ్రామాలకు కావాల్సిన వసతులు సౌకర్యాల కల్పనకు ఈ కేటాయింపులు దోహదం చేస్తాయి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఇస్తూ మౌలిక వసతుల కల్పనకు తోడ్పా టు చేస్తున్నారు,గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం అని మురళీకృష్ణ తెలిపారు.

## పట్టణ సచివాలయ ఉద్యోగుల సంఘం ఏర్పాటు



**పెడన,మార్చి 5 (వార్తాప్రభ) :** సచివాలయ ఉద్యోగులు భజనలతో కాకుండా బాధ్యతతో పార్టీలతో సంబంధం లేకుండా ప్రభుత్వంతో కలిసి పని చేస్తూ ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రతి ఉద్యోగి ఉండాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పి రాము అన్నారు. ఈ మేరకు పట్టణ సచివాలయ ఉద్యోగుల ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని షాది ఖానా లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సచివాలయ ఉద్యోగ సంఘ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలు పట్టణ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా పి.రవి కుమార్, ఉపాధ్యక్షులుగా ఎం మానసవీణ సెక్రటరీగా అబ్దుల్ సమద్ ట్రెజరరిగా ఎం. శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా జి.శివకుమార్ మరియు కమిటీ నెంబర్లుగా బి. రమ్య కే.మణికంఠ పజిల్లున్నీసా బేగం నియామకం జరిగిందన్నారు. అనంతరం ఉద్యోగులకు సంబంధించిన డైరీ ని ఆవిష్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు బాధ్యతతో మెలగాలని, ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా పని చేయాలని పార్టీలకు అతీతంగా ప్రభుత్వంతో కలిసి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వి.వి.ఎస్. వరప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సింహాద్రి రాంబాబు పి.వి పరమేశ్వరరావు గొల్లపూడి శ్రీనివాసరావు, కే. లోకేశ్వరరావు ఎస్.వి.వి. రామారావు కె.వి.ఆర్ దుర్గాప్రసాద్, పట్టణ సచివాలయ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

## శ్రీకృష్ణ అఖిల భారత నిత్య అన్నదాన సేవా సంస్థ నూతన కమిటీ

- అధ్యక్షులుగా గొర్ల సత్యనారాయణ యాదవ్.
- ప్రధాన కార్యదర్శిగా దారబోయిన శ్రీనివాస్ యాదవ్ లు ఏకగ్రీవ ఎన్నిక.





**నంద్యాల,మార్చి 5 (వార్తాప్రభ) :** శ్రీకృష్ణ అఖిల భారత నిత్య అన్న దాన సేవా సంస్థ, శ్రీశైలం కమిటీ సమావేశం నంద్యాలలోని శ్రీకృష్ణ దేవాలయంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశం లో 46 సభ్యులకు గాను 30 మంది హాజరు అవ్వగా 2025 -2028 కు నూతన కమిటీని ఎన్నుకున్నారు. సభ్యులందరి ఆమోదం మేరకు కోరం ఏర్పాటు అయినందువలన నూతన కమిటీ ఎన్నికకు తీర్మానం ఏర్పాటు చేశారు. తదనుగుణంగా అధికారిక హోదాలో వచ్చిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ నాగేష్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అధ్యక్షునిగా గొర్ల సత్యనారాయణ యాదవ్ ను దార బోయిన శ్రీనివాస్ యాదవ్, దొండపాటి శ్రీనివాస్ యాదవ్ లు బలపరిచారు. తదుపరి సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆ మోదం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ కూడా ఏకగ్రీవంగా ఎన్నికయింది. శ్రీకృష్ణ అఖిలభారత నిత్య అన్నదాన సేవా సంస్థ ఉపాధ్యక్షులుగా మైల్కోల్ బాల మల్లేష్ యాదవ్, గొర్ల వెంకట్ రాముడు యాదవ్, బత్తుల ప్రకాష్ యాదవ్, మూడు మంచి బాల గుర వయ్య యాదవ్ లు, కోశాధికారి ఏషం మనీష్ యాదవ్, జాయింట్ కార్యదర్శిగా దొండపాటి శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శులుగా కూరా కుల బాపయ్య యాదవ్, కడియం వెంకటేశ్వర్లు. యాదవ్, నరిగర్ల వేణుగోపాల్ యాదవ్ లను ఎన్ను కున్నారు.ఈ కమిటీ 2025 - 2028 వరకు వరకు ఉంటుందనీ ఎన్నికల అధికారి ఒక ప్రకటన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రముఖులు డాక్టర్ బాల మద్దయ్య, వై.నాగేశ్వరరావు యాదవ్, మేకల రాజేందర్ యాదవ్, చింతల రవీంద్రనాథ్ యాదవ్, గొంటి శ్రీనివాస్ యాదవ్, పోచబోయిన గణేష్ యాదవ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేల ఆరోగ్యాన్ని సేంద్రియ ఎరువులు వాడకం ద్వారా పెంచుకోవచ్చు-డి ఎం ఎఫ్ విజయకుమారి

- కీర్తిరాయునిగూడెం,వెదురుబీడెం గ్రామాలలో పొలంపిలుస్తోంది






**మైలవరం,మార్చి 5 (వార్తాప్రభ) :** నేల ఆరోగ్యాన్ని సేంద్రియ ఎరువులు వాడకం ద్వారా పెంచుకోవచ్చు అని జిల్లా వ్యవసాయ అధికారి డి ఎం ఎఫ్ విజయకుమారి అన్నారు.పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని కీర్తిరాయునిగూ డెం,వెదురుబీడెం గ్రామాలలో మొక్కజొన్న మరియు మామిడి పైరు ను స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ముందుగా వెదురుబీడెం గ్రామాలలోని ఎం పి యు పి పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో పంట సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేంద్రియ ఎరువులు వాడకంతో సేంద్రియ కర్బనం పెరిగి రసాయన ఎరువుల వినియోగం పెరుగుతుందని తెలిపారు.రసాయన పురుగుమందులు మరియు రసాయన ఎరువుల వాడకం తగ్గించటం ద్వారా తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని రైతులకు వివరించారు.భూమి కలిగిన ప్రతిరైతు కూడా ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ నందు గ్రామ వ్యవసాయ మరియు గ్రామ ఉద్యాన సహాయకుల ద్వారా విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.సంధ్యారాణి, ఎంపిఇఒ ఎం.దివ్య,వి ఏ ఏ, ఐ.హోనస్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకింగ్ రంగంపై అవగాహన పెంపొందించుకోవాలి






**చల్లపల్లి: అవనిగడ్డ,మార్చి 5 (వార్తాప్రభ) :** బ్యాంకింగ్ రంగంపై ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుని ఆన్‌లైన్ మోసాలు , సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని చల్లపల్లి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చల్లపల్లి శాఖ సీనియర్ మేనేజర్ పి.వెంకటరావు అన్నారు. బుధవారం చల్లపల్లిలోని శ్రీ వివేకనంద డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా, డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఆర్థికపరమైన క్రమశిక్షణ కలిగి ఉండాలని, పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు .శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి. రమేష్ బాబు గ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఇండియన్ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ ప్రశాంత్ నాగ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా ప్రయోజనాల గురించి వివరించారు. ఈ వర్క్ షాప్ లో రిసోర్స్ పర్సన్లు బాబురావు, యం.ఆశ, ఎం సూర్య చంద్రరావు, కె. రాజు ఆర్థిక అక్షరాస్యత విషయాలప్కె అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేరిట ముద్రించిన ఆర్థిక అక్షరాస్యత బుక్‌లెట్ లను విద్యార్థులకు అందించి, అందులోని ప్రధాన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్లను బహుకరించారు.

## ఆలయ పునః ప్రతిష్టాపన కార్యక్రమం...

**మచిలీపట్నం,మార్చి 5 (వార్తాప్రభ) :** స్థానిక ఈడేపల్లి, కురుమవీధి లో జీర్ణోద్ధరణ చేసిన ప్రాచీన శ్రీ అయోధ్య రామ మరియు బీరప్ప స్వామి ఆలయంలో పునః ప్రతిష్ఠ చేయనున్న విగ్రహాల పూజ కార్యక్రమం లో బాగంగా శ్రీ విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ ఘనాపాఠి మరియు వారి శిష్య బృందం బ్రహ్మత్వ లో గురువందనం, గణపతి పూజ, పుణ్యాహవాచనం, వాస్తు పూజ,హోమం, పర్యాగ్ని కరణం, యాగశాల ప్రవేశం,షోడశ స్తంభ పూజ, అఖండ స్థాపన, అంకురారోపణ,వాస్తు, క్షేత్రపాలక, చతుషష్టి యోగిని, నవగ్రహ పరివార దేవత ఆవాహనలు, విగ్రహ సూక్తి, ఈరోజు హోమములు దేవతామూర్తులను ధాన్యాధివాసం లో ఉంచారు. భక్తుల చేత ధాన్యాన్ని విగ్రహాలపై వేయుటకు అనుమతించారు. పంచామృత,పంచగవ్య, అధివాసములు మొదలైన కార్యక్రమాలు ఈరోజు నిర్వహించారు.



Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188